జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 238 విశాఖపట్నం శనివారం 15 మే 2021 8 పేజీలు వెల : 5.00



# మర్రి చెట్టులా తయారవుతున్న మోడీ, షా..!

గాంధీనగర్, మే 10, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీలో మరో నాయకత్వం ఎదగనివ్వకుండా చేస్తున్నారా? అవును తమకు మరో పదేళ్ల పాటు ఎదురు లేకుండా చూసుకునేందుకు మోదీ, అమిత్ షాలు ముందునుంచే ప్రయత్నిస్తున్నారు. పదేళ్ల పాటు దేశాన్ని ఏలాలన్నది వారి లక్ష్యంగా కన్పిస్తుంది. అందుకోసమే తమ వారసులను ఎవరినీ ఎదగనివ్వకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోసారి 2024లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే మరోసారి ప్రధానిగా నరేంద్రమోదీని చేయాలన్నది అమిత్ షా ఆలోచనగా ఉంది. నరేంద్రమోదీ కాకుంటే ఆ స్థానంలో అమిత్ షా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈనేపథ్యంలో బీజేపీలో యువనేతలను ఎదగనివ్వడం లేదన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. నిజానికి మోదీ, అమిత్ షాలు నాయకత్వ బాధ్యతలను స్వీకరించిన తర్వాతే దేశ వ్యాప్తంగా బీజేపీ జెండా ఎగురవేయగలిగింది. ఇందులో మరో సందేహానికి తావులేదు. వరస ఎన్నికల్లో గెలుపులు వారి ఇమేజ్?ను మరింత పెంచాయనే చెప్పాలి. అందుకోసమే రికార్డు బ్రేక్ చేయాలన్నది మోదీ ఆలోచనగా ఉంది. మరోసారి ప్రధాని పీఠమెక్కి రికార్డు సృష్టించాలనుకుంటున్నారు. అందుకోసమే బీజేపీలో ఉన్న యువనాయకత్వాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. దేవేంద్ర ఫడ్నవిస్, యోగి ఆదిత్యానాథ్ వంటి యువనేతలతో పాటు నితిన్ గడ్కరీ వంటి సీనియర్ నేతలను కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అందుకే తమకు నమ్మకమైన వ్యక్తిని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమించారంటారు. కొంత కాలం వరకూ ఆర్ఎస్ఎస్ ప్రభావం పనిచేసేది. అయితే ఇప్పుడు మోదీ, షాలు ఆర్ఎస్ఎస్ ను కూడా పెద్దగా పట్టించుకోవడం లేదంటున్నారు. అందుకే ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చి బీజేపీలో కీలక పాత్ర పోషించిన రామ్ మాధవ్ లాంటి వారు తిరిగి అటువైపే వెళుతున్నారు. సంఘ్ పరివార్ ను కూడా అయోధ్య లాంటి అంశాలతో తమ గుప్పిట పట్టేశారంటున్నారు. తమకు పార్టీ పరంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఇప్పటి నుంచే అన్ని రకాలుగా పావులు కదుపుతున్నారు. రాష్ట్ర బీజేపీలపై పూర్తి పట్టు సాధించారు. మొత్తం మీద జనం ఆదరిస్తే మరో పదేళ్లపాటు కుర్చీనుంచి దిగేందుకు మోదీ ఇష్టపడటం లేదన్న టాక్ బాగా విన్పిస్తుంది.



# ఎంపీ రఘురామ అరెస్ట్

హైదరాబాద్,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని రఘురామ ఇంటికి వెళ్లిన సీఐడీ అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. 124 ఐపీసీ–ఏ సెక్షన్ కింద రఘురామరాజుపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఆయనను అరెస్ట్ చేశారు. అయితే మొదట్లో వారిని సీఆర్పీఎఫ్ పోలీసులు అడ్డుకున్నారు. తమ ఉన్నతాధికారుల అనుమతి ఉంటేనే అదుపులోకి తీసుకునేందుకు ఒప్పుకుంటామని సీఆర్పీఎఫ్ పోలీసులు తేల్చి చెప్పారు. ఇదిలా ఉంటే, బలవంతంగా ఆయన్ను పోలీసులు అక్కడి నుంచి తీసుకు వెళ్లారని సమాచారం. రఘురామ పుట్టినరోజు నాడే సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడం సర్వత్రా చర్చ జరుగుతోంది. గత కొంతకాలంగా ఏపీ సర్కార్‌పై రఘురామ తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. సీఎం జగన్, సజ్జల, వైవీ సుబ్బారెడ్డి తదితరులపై ఆయన పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ తప్పులను ఎండగడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఇంటికి ఏపీ సీఐడీ పోలీసులు రావడం.. అరెస్ట్ చేయడం రాజకీయంగా తీవ్ర దుమారాన్ని లేపుతోంది.

# తెలంగాణ సరిహద్దులో ఏపీ అంబులెన్స్‌ల నిలిపివేత

## అంబులెన్స్‌ల నిలిపివేతతో కోవిడ్ పేషెంట్ల ఇబ్బందులు




సూర్యాపేట,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ సరిహద్దులో ఏపీ అంబులెన్స్‌లను తెలంగాణ పోలీసులు నిలిపివేస్తున్నారు. అంబులెన్స్‌లను వెనక్కి పంపడంతో కోవిడ్ పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి లెటర్, కోవిడ్ కంట్రోల్ రూమ్ నుంచి జారీ చేసిన పాస్‌లు ఉంటేనే అనుమతి ఇస్తున్నారు.

పంచలింగాల టోల్‌గేట్ వద్ద..

కర్నూలు: పంచలింగాల టోల్‌గేట్ తెలంగాణ సరిహద్దు వద్ద ఏపీ అంబులెన్స్‌లపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. అంబులెన్స్ అపివేయటంతో చికిత్స అందక ఒకరు మృతి చెందారు. ఆర్టీపీ బోర్డర్ వద్ద మరికొన్ని అంబులెన్స్‌లు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసు అధికారులతో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడారు. అంబులెన్స్‌లను పంపించేందుకు అధికారులతో కూడా ఎమ్మెల్యే చర్చలు జరిపారు. దీంతో అంబులెన్స్‌ను అనుమతించారు.

కాగా, పొరుగు రాష్ట్రాల నుంచి కోవిడ్–19 వైద్య సేవల కోసం తెలంగాణకు వస్తున్నవారిని అనుమతించే విషయంలో (మిగతా 2లో..)

# ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో గణనీయ పురోగతి

అమరావతి,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో ఆంధ్రప్రదేశ్ గణనీయ పురోగతి కనబరుస్తోంది. రాష్ట్రంలో వివిధ ఆస్పత్రులకు విస్తృతంగా ఆక్సిజన్ సరఫరా చేస్తోంది. ప్రధానంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాయడంతో రాష్ట్రంలో సానుకూల పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం మరో మూడు ఐఎస్ఓ ట్యాంకులు ఇవ్వనుంది. రేపు మధ్యాహ్నం దుర్గాపూర్‌లో ఐఎస్ఓ ట్యాంకులు అందజేయనుంది. ఎల్లుండి 60 టన్నుల ఆక్సిజన్‌తో ప్రత్యేక రైలు కృష్ణపట్నం చేరుకోనుంది. ఇప్పటికే దుర్గాపూర్ స్టీల్ ఫ్యాక్టరీలో 2 ట్యాంకుల్లో అధికారులు ఆక్సిజన్ నింపారు.

(మిగతా 2లో..)

# కోవిడ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి ఆళ్ల నాని




విశాఖపట్నం,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: షీలానగర్‌లో కోవిడ్ కేర్ సెంటర్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని శుక్రవారం ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో 300 ఆక్సిజన్ బెడ్లు కలిగిన కోవిడ్ కేర్ సెంటర్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి ఏర్పాటు చేశారు. ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు కురసాల కన్నబాబు, అవంతి శ్రీనివాస్, ఎంపీ విజయసాయిరెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా కోవిడ్ కేర్ సెంటర్: మంత్రి ఆళ్ల నాని

30 మంది వైద్యులు, 90 మంది నర్సులతో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేశారని మంత్రి ఆళ్ల నాని అన్నారు. ప్రగతి భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొప్ప కార్యక్రమం అని అభినందించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆక్సిజన్ అవసరం చాలా ఉందని.. ఆక్సిజన్ సరఫరాకి సంబంధించి పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఆస్పత్రుల్లో జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి బెడ్‌కు ఒక్కో సిలిండర్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# తెలంగాణ హైకోర్టు చెప్పినా ఆపుతున్నారు:సజ్జల



అమరావతి,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ సరిహద్దుల్లో అంబులెన్స్‌లు అడ్డుకోవడంపై ఏపీ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తెలంగాణ అధికారులతో ఏపీ సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడారు. అనంతరం ఈ విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సరిహద్దుల్లో అంబులెన్స్‌లను ఆపొద్దని తెలంగాణ హైకోర్టు చెప్పినా అక్కడి పోలీసులు అడ్డుకుంటున్నారని చెప్పారు. తమ వాళ్లను తాము చూసుకోవాలనే పట్టుదలలు పెరుగుతున్నాయని చెప్పారు. దీనిపై సంయమనంతో వ్యవహరిస్తున్నామని.. న్యాయస్థానాలను ఆశ్రయించి సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఏపీ రోగులు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఎక్కడా లేని సమస్య హైదరాబాద్ వెళ్లే వాళ్లకే వస్తోందన్నారు. ఇది మానవత్వంతో చూడాల్సిన వ్యవహారమని చెప్పారు. ఈ వ్యవహారంపై సీఎం జగన్ అధికారులతో చర్చించారని సజ్జల తెలిపారు. (మిగతా 2లో..)

Page No. 2

ఆశయాలు

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
2. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటీస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI Act) పరిధిలో ఉంచుట.
3. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతా కులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తి, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
4. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
5. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
6. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
7. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
8 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
9. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
10. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీదులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
11. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేదించుట.
12. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
13. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
14. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌళిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
15. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
16. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
17. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
18. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
19. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
20. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

అసక్తి ఉన్నవారు సంప్రదించగలరు

ఆంధ్రప్రదేశ్
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
సమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సాంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376

తెలంగాణ
మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్, 9949479292
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs
నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై పూలే... జై భారత్





# కోవిడ్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**లింగంగుంట్ల కోవిడ్ హాస్పిటల్ నందు ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకస్మిక పర్యటన**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, బాధితుల వద్ద వసూళ్లకు పాల్పడిన 4 గురు సిబ్బంది సస్పెన్షన్**

**పారిశుద్ధ్యం, వసతులు కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**వైద్యులు,స్టాఫ్ నర్సులుతో సమావేశం ఏర్పాటు చేసి వారు అనుసరించవలసిన విధివిధానాలను తెలిపిన ఎమ్మెల్యే**

**టమృతదేహాల తరలింపు, రోగులు చేర్చేటప్పుడు ఎటువంటి అవకతవకలు జరిగినా తక్షణమే విధులనుండి తొలగించాలని ఆదేశం**




నరసరావుపేట, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోవిడ్ వైద్య సిబ్బంది ని హెచ్చరించారు. శుక్రవారం లింగంగుంట కాలనీ లో గల కోవిడ్ హాస్పటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో వైద్యులు, నర్సులు కష్టపడి రోజుకు 200 మందికి సేవలందిస్తున్నారు కావున కేవలం పారిశుద్ధ్య నిర్వహణ వలన వారి కష్టాన్ని వృధా కానివ్వద్దని , ఇంత పెద్ద వైద్యశాల ప్రభుత్వ ఆధీనంలో నడిచేటప్పుడు కొన్ని ఇబ్బందులు ఏర్పడటం సహజం .వాటిని భూతద్దంలో చూడొద్దు .దయచేసి వాటిని మా దృష్టికి తీసుకురండి. తప్పకుండా పరిస్కారం చూపిస్తాం ,అంతేకానీ ఇంతమంది అహర్నిశలు కృషి చేస్తున్న కానీ మీరు చూపే ఒక్క చిన్న తప్పు వారి ఆత్మస్థైర్యన్ని దెబ్బతీస్తుందని అన్నారు.మందుల కొరకు రోగులను బయటకు పంపించవద్దని అన్ని రకాల మందులు ప్రభుత్వం సరఫరా చేస్తుందని వైద్యులు గమనించి వారికి అన్ని రకాల మందులు ఉచితంగా ఇక్కడే అందివ్వాలని అన్నారు.రెమెడిసివిర్ సరఫరా తక్కువగా ఉన్న నేపథ్యంలో వ్యాధి తీవ్రతను బట్టి వైద్యులు ఏ రోగికి ఇవ్వాలో వారికి అందిస్తారని, దీనికోసం ప్రత్యేకంగా ఒక రిజిస్టర్ నమోదు చేస్తున్నామని ఇందులో ఎటువంటి అవకతవకలు జరగటానికి వీలులేదని అన్నారు. పేషెంట్లు కూడా బాధ్యతతో మెలగాలని, బాత్రూమ్ లలో ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన, మల విసర్జన చేయకుండా వాటిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీపై కూడా ఉందాని,సిబ్బంది కొరత ఉన్న నేపథ్యంలో రేపు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియామకాలు జరగనున్నాయని, ఆసక్తి ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు హాజరు కాగలరని తెలిపారు.ఈ విపత్కర పరిస్థితుల్లో ఇక్కడ పనిచేసే ఎందరో డాక్టర్లు, నర్సులు,వాచ్మాన్ లు కోవిడ్ బారిన పడ్డారు,అయినా వారు మనోధైర్యాన్ని కోల్పోకుండా సేవలు అందిస్తున్నారని, వారి మనోధైర్యాన్ని దెబ్బతీసేవిదంగా కొంతమంది వీడియోలు తీస్తూ, వారిని బెదిరిస్తూ వారిలో భయాందోళనలు సృష్టిస్తున్నార ని ఇటువంటి పనులు చేయవద్దని తెలిపారు.పారిశుద్ధ్యం వరకు వైద్యశాలకు సంబంధించి మునిసిపాలిటీ వారు తమ ఆధీనంలోకి తీసుకోవలసిందిగా ఆదేశించారు.ఒక సూపర్వైస్సార్ ని నియమించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయించే విదంగా ప్రణాళిక సిద్ధం చేయాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించడం జరిగింది.ఏదైనా సమస్య ఉంటే నాకు కానీ, సూపురిండెంట్ కి కానీ, ఆర్మ్ ఓ కి కానీ ,అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శేషిరెడ్డి కి కానీ తెలియజేయండి తప్పకుండా పరిష్కరిస్తాం మని ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా హాస్పిటల్ సూపరిండెంట్ శ్రీనివాస నాయక్ , ఆర్ ఎం ఓ చంద్రశేఖర రెడ్డి , అభివృద్ధి కమిటీ చైర్మన్ శేషిరెడ్డి , మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి , డిఎస్పీ విజయ భాస్కర రావు ,డి. ఈ శ్రీనివాసరావు ,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు మృతి



రాజుపాలెం, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: మండల ప రి ధి లో ని అ న ు పా లె ం గ్రా మ ం పంచాయతీకి చెందిన అటువంటి సాధు పాటి కోటేశ్వరరావు తండ్రి నాగేశ్వరరావు ఉపాధి హామీకి పనికి సోమవారం నుంచి అతను పనికి వెళ్తున్నాడుఈక్రమంలో రోజు లాగ పనికి దగ్గరికి వచ్చి పని చేస్తున్న తరుణంలో వంతులు అవ్వడంతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు నాకు వంతులు అవుతున్నవి ఆని చెనగా అతను ఊర్లోకి ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండటంతో అతను పిడుగురాళ్ళ హాస్పిటల్ తీసుకెళ్లా మన్నాడు హాస్పిటల్ తీసుకుని వెళ్ళే మర్గ మధ్యలో నే మరణించటం జరిగింది.

## స్వీయ నియంత్రణ తోనే కరోన వ్యాప్తికి అడ్డుకట్ట:చైర్మన్



బెల్లంకొండ,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంకొండ పంచాయితీ పరిధిలోని వర్తక వ్యాపార సముదాయాలు రెండు వారాల పాటు దుకాణాలు వ్యాపార సముదాయాలు ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే తెరిచి ఉండాలని కరోనా మహమ్మారి అరికట్టడానికి సెల్ఫ్ లాక్ డౌన్ విధించు కోవడమే సరైన నిర్ణయమని బెల్లంకొండ జడ్ పి హెచ్ఎస్ స్కూల్ చైర్మన్ షేక్ బురాన్ బాబు స్పష్టంచేశారు కరోనా మహమ్మారి అత్యంత వేగంగా భయంకరంగా విస్మరిస్తున్న తరుణంలో మనమందరం జాగ్రత్తగా ఉండాలన్నారు కోవీడ్ సెకండ్ వేవ్ భారి నుంచి ప్రజలను రక్షించడానికి స్వయం నియంత్రణ ఏకైక మార్గమని పేర్కొన్నారు మండల పరిధిలోని ప్రజలందరూ నిత్యవసర సరుకులు కొనుగోలుకు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కొనుగోలు చేయుటకు రావాలని విజ్ఞప్తి చేశారు అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచనలు చేశారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రజలందరికీ కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోవాలని స్పష్టం చేశారు ఎలాంటి అపోహలు అవసరం లేదని వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరికి శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు ప్రజల ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడటానికి ఏ రాష్ట్రం చేయనంత గా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి వ్యాక్సినేషన్ ప్రక్రియను సజావుగా కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు ప్రజలందరూ సెల్ఫ్ లాక్ డౌన్ కు సహకరించాలని వారు కోరారు.

# రోజురోజుకూ పెరుగుతున్న పాజిటివ్ కేసులు

**చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న వైరస్**

**కోవిడ్ సెకండ్ వేవ్ విజృంభించడంతో బెంబేలెత్తుతున్న ప్రజలు**



రేపల్లె,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: రేపల్లె మండలంలో కరోనా పంజా విసురుతోంది. గతంలో కోవిడ్ కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయనిపించినా... ఇటీవల కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. వేసవి కాలంలోనూ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్నది. 15 రోజుల నుంచి పాజిటివ్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. అయితే చాలామంది మొదటి దశలో వ్యాక్సిన్ వేయించుకోవడానికి ముందుకు రాకపోవడంతో కోవిడ్ సెకండ్ వేవ్ విజృంభించడంతో భయాందోళనకు గురై వ్యాక్సిన్ కోసం క్యూలైన్లు కడుతున్నారు. ఓ వైపు నిర్ధారణ పరీక్షలు.. మరోవైపు నివారణ చర్యలు.. ఇంకోవైపు వ్యాక్సినేషన్ కొనసాగుతున్నా.. మహమ్మారి మాత్రం నియంత్రణలోకి రావడం లేదు.ఎక్కడ చూసినా శ్రద్ధాంజలి, వీడ్కోలు, ఇక సెలవు పోస్టర్లు బెంబేలెత్తుతున్న ప్రజలు కోవిడ్ టెస్ట్ రిజల్ట్ రాకముందే మృత్యువాత పడటంతో, ఇది వేరే కొత్త రకం జబ్బు అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు 45 ఏండ్లు పైబడిన వారందరూ టీకా తీసుకోవాలని, అప్పుడే ముప్పు నుంచి బయటపడే అవకాశం ఉన్నదని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాక్సిన్ తీసుకోవాలని గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైరస్ వ్యాప్తి 15 రోజులుగా తీవ్రంగా ఉన్నదని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రజలు మాస్కులు ధరించి, భౌతికదూరం పాటించాలని సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ఇంట్లో నుంచి బయటికి రావొద్దని పేర్కొంటున్నారు. ప్రజలు నిర్లక్ష్యం వీడాలని, కొవిడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వారు కోరుతున్నారు. ఫంక్షన్లు, శుభకార్యాలు వాయిదా వేసుకోవడం మంచిదని, గుంపులుగా ఉండకూడదని వివరిస్తున్నారు. ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని సూచిస్తున్నారు.

గ్రామాల్లో రాత్రి 10 గంటల వరకూ దుకాణాలా.

మండలంలోని ఆయా గ్రామాల్లో నానాటికీ కరోనా విజృంభిస్తోన్నా సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తోన్నారనే ఆరోపణలు వినిపిస్తోన్నాయి. ఇప్పటికే............... గంటలకే మూసివేయించి కరోనా కట్టడికి స్థానిక అధికారులు తగు చర్యలకు ఉపక్రమించారు. రేపల్లె మండల గ్రామాల్లో మాత్రం దుకాణాలు రాత్రి 10 గంటల వరకూ యథేశ్చగా కొనసాగుతోన్నా అధికారులు మిన్నకుండి పోతోన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి మండలం లోని గ్రామాల్లో వ్యాపార దుకాణాల కు సమయ పాలన విధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆక్సిజన్ సేకరణ, పంపిణీలో గణనీయ పురోగతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక రైలు ద్వారా మూడు ట్యాంకుల చొప్పున నిరంతర ఆక్సిజన్ సరఫరా చేయనున్నారు. ప్రత్యేక రైలులో ఒక్కో ట్రిప్పులో 60 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ రానుంది. ఒడిశాలో వివిధ ఫ్యాక్టరీల నుంచి ప్రత్యేక రైలు ఆక్సిజన్ సేకరించనుంది. దీంతో నెల్లూరు, రాయలసీమ జిల్లాలో ఆక్సిజన్ రిజర్వ్‌లో ఉంచగలమని అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రానికి గుజరాత్ నుంచి మరో 110 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ రానుంది. రేపు ప్రత్యేక రైలు ద్వారా గుంటూరుకు ఈ ఆక్సిజన్ చేరుకోనుంది.

## కోవిడ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి ఆళ్ల నాని

(మొదటి పేజీ తరువాయి)

కోవిడ్ కేర్ సెంటర్..

అత్యున్నత ప్రమాణాలతో వైద్య సదుపాయాలు: ఎంపీ విజయసాయిరెడ్డి

ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ప్రభుత్వం వైద్యం అందిస్తోందని.. అత్యున్నత ప్రమాణాలతో వైద్య సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఆక్సిజన్ వైఫల్యం వల్ల కోవిడ్ బాధితులు ఇబ్బంది పడకూడదన్నదే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రగతి భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోవిడ్ బాధితులకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. కోవిడ్ కేర్ సెంటర్‌లో పెషెంట్ల అటెండెన్స్ డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు చేశామన్నారు. కోవిడ్ కేర్ సెంటర్‌లో అన్ని రక్షణ చర్యలు ఏర్పాటు చేశామని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

## తెలంగాణ హైకోర్టు చెప్పినా ఆపుతున్నారు:సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని ప్రాంతాలను తమకిచ్చారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ సరిహద్దులో అంబులెన్స్‌లను అడ్డుకుంటున్న వ్యవహారంపై ఆ రాష్ట్ర సీఎం కేసీఆర్‌తో ఏపీ జగన్ మాట్లాడుతున్నారని సజ్జల అన్నారు. అధికారికంగా కాకపోయినా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్‌తో జగన్ మాట్లాడలేదని ఎందుకు అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఏపీలో సదుపాయాలు లేవనే రోగులు హైదరాబాద్ వెళున్నారని తెదేపా నేతలు అంటున్నారని.. వారి ప్రభుత్వం ఉన్న ఐదేళ్లలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు వల్లే ప్రజలు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని హక్కును ప్రజలు కోల్పోయారని సజ్జల ఆరోపించారు.

## తెలంగాణ సరిహద్దులో ఏపీ అంబులెన్స్‌ల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందేందుకు రావాలంటే సదరు ఆస్పత్రి అంగీకారం తప్పనిసరిగా ఉండాలని తెలిపింది. చికిత్స చేసేందుకు సానుకూలంగా ఉన్నట్టుగా ఆస్పత్రితో ముందస్తు ఒప్పందం చేసుకోవాలని పేర్కొంది. అనంతరం పోలీసు శాఖ అనుమతి కోసం కంట్రోల్ రూమ్‌కు వివరాలు సమర్పించి రసీదు తీసుకోవాలని సూచించింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ను అందించిన: "సర్పంచ్":బి.నరసింహ నాయక్



బెల్లంకొండ, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ను పురస్కరించుకొని న్యూ చిట్యాల గ్రామపంచాయతీ లోని ముస్లిం కుటుంబాలకు శుక్రవారం నాడు సర్పంచ్ బి.నరసింహ నాయక్ రంజాన్ కానుకను అందించారు ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని అన్ని కులాలు మతాలకు వేదికని భిన్నత్వంలో ఏకత్వం ఉన్న ఏకైక దేశం భారతదేశమని ప్రపంచానికి ఆదర్శంగా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు అందుకే పేద ప్రజలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో వారికి కానుకలు అందజేయడం జరిగిందన్నారు ఈ దేశంలో ప్రజలంతా అన్ని కులాలు మతాలకు సంబంధించిన పండుగలను కలిసికట్టుగా చేసుకోవటం గొప్ప విషయమని కరోనా మహమ్మారి పారిపోవాలని ముస్లింలంతా రంజాన్ పర్వదినాన ప్రార్ధనలు చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్రిమేకల హుస్సేన్ వార్డు సభ్యులు షేక్ సుభాని షేక్ సైదా మొగలి రవీంద్ర నున్సావత్ వెంకట్రావు నాయక్ భూక్య కామేశ్వరావు నాయక్ పాశం రామకోటేశ్వరరావు ఉల్లిగడ్డల వీరయ్య బాణావత్ ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో "ఈద్-ఉల్-ఫితర్" జరుపుకున్న ముస్లిం సోదరులు



బెల్లంకొండ,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని బెల్లంకొండ నందిరాజుపాలెం న్యూ చిట్యాల పాపాయపాలెం వన్నాయపాలెం గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ముందస్తుగా ప్రభుత్వం ప్రకటించిన షరతులతో నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్క మసీదు కాడ శానిటైజర్ ఏర్పాటు చేసి బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగింది బెల్లంకొండ మసీదులో 30 మందితో ప్రార్ధనలను నిర్వహించుకున్నారు బెల్లంకొండ మసీదులో మౌలాన మాట్లాడుతూ రంజాన్ గురించి రంజాన్ యొక్క విశిష్టత మరియు జకాత్ ఫిత్రా ల గురించి క్లుప్తంగా వివరించారు నమాజ్ సమయంలో మనిషికి మనిషి మూడు మీటర్ల భౌతిక దూరం పాటిస్తూ ముఖానికి మాస్కు ధరించి ప్రార్ధనలు నమాజ్ అనంతరం (దువ) ప్రార్ధన సమయంలో కరోనా మహమ్మారి కి గురైన ప్రజలు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ కరోనా మహమ్మారి ఉధృతంగా విస్తరిస్తున్న తరుణంలో మనమందరం జాగ్రత్తగా ఉండాలనీ వారు కోరారు

# స్వీయ రక్షణ చాలా అవసరం:ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు






సత్తెనపల్లి,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు స్వీయ రక్షణ చాలా అవసరం అని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నరసరావు పేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పర్మనెంట్ కోవిడ్ వాక్సినేషన్ సెంటర్ ను లినరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , సత్తెనపల్లి శాసన సభ్యులు అంబటి రాంబాబు సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కరోనా ను ఎదుర్కోవటానికి వ్యాక్సినేషన్ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. కరోనా బాధితులకు బెడ్ల కొరత లేకుండా చూస్తున్నామని అన్నారు. గడిచిన 15 రోజుల్లో జిల్లాలో ఎక్కువగా బెడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆక్సిజన్ సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. జిల్లాకు భారీగా ఆక్సిజన్ టాంకర్లను తెస్తున్నట్లు చెప్పారు. రెమిడెసివర్ ఇంజక్షన్లు సకాలంలో ఎక్కువగా అందేలా.. సత్తెనపల్లి లోని " సేఫ్ ఫార్మసీ'' నందు తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. కేంద్రం సుముఖంగా ఉందని, అనుమతి లభిస్తే ఇంజక్షన్ల కొరత చాలా వరకు తీరుతుందని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, స్వీయ రక్షణ చాలా అవసరమని తెలిపారు. మీడియాలోని కథనాలు చూసి భయాందోళన చెందవద్దని ఎంపీ గారు కోరారు.

## ఈద్- దుల్ -ఫితర్- ముబారక్ - షవ్వాల్ నెల ప్రారంభం -సయ్యద్ తయ్యబ్ అహ్మద్



రేపల్లె మే 14, ప్రజాపాలన ప్రతినిధి: ముస్లింలు పవిత్ర రంజాన్ పండుగ రోజున ముస్లిం సోదరులంతా తమ ఇళ్లలోనే ఉంటూ రంజాన్ ప్రార్థనలు జరుపుకున్నారని రేపల్లి నియోజకవర్గ గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ తయ్యబ్ అహ్మద్ అన్నారు.నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల పాటు పవిత్ర ప్రార్థనలతో, రోజు కఠిన ఉపవాసం తో నెల వంక దర్శనంతో ''ఈద్-ఉల్-ఫితర్'' జరుపు కోవడం చాలా సంతోషమన్నారు.కరోనా నేపథ్యంలో అందరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించి నమాజు ప్రార్థనలు చేసుకున్నామని అని ఆయన తెలిపారు. షవ్వాల్ నెల ప్రారంభమైందని 6 రోజులు ఉపవాసాలు ఉండాలని ఆయన కోరారు. పండుగ శాంతి,ప్రగతికి ప్రతీకగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. ఈదుల్ ఫిత్ర్ పండుగను ముస్లిమ్ సమాజానికీ, దేశ ప్రజలకు శాంతి, ప్రశాంతతల సాధనంగా చేయాలని, కరోనా నుండి ప్రజలకు విముక్తి ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాను.ఆమీన్‌సంతోషంగా ఉండండి, స్థిరంగా ఉండండి. ఉన్నతంగా ఎదగండి.. అని ప్రజలకు హితబోధ చేశారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుడు బెల్లంకొండ శరాబంధి మరణం పార్టీకి తీరని లోటు



రేపల్లె,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంకొండ శరాబంది జిల్లా, రాష్ట్ర కమిటీ లలో పనిచేసారు. రాష్ట్ర బేవరేజెస్ కమిటీ మెంబర్ గా, కృష్ణా డెల్టా వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ వైస్ చైర్మన్ గా పనిచేసారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆభగవంతుడిని ప్రార్థిస్తున్నామని రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు జంపని చెన్నకేశవరావు జీవి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## కోవిడ్ వాక్సినేషన్ సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే, ఎంపీ



సత్తనపల్లి, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పర్మనెంట్ కోవిడ్ వాక్సినేషన్ సెంటర్ ను లినరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, సత్తెనపల్లి శాసన సభ్యులు అంబటి రాంబాబు గారులి సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కరోనా ను ఎదుర్కోవటానికి వ్యాక్సినేషన్ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు మాట్లాడుతూ.. కరోనా బాధితులకు బెడ్ల కొరత లేకుండా చూస్తున్నామని అన్నారు. గడిచిన 15 రోజుల్లో జిల్లాలో ఎక్కువగా బెడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆక్సిజన్ సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. జిల్లాకు భారీగా ఆక్సిజన్ టాంకర్లను తెస్తున్నట్లు చెప్పారు. రెమిడెసివర్ ఇంజక్షన్లు సకాలంలో ఎక్కువగా అందేలా.. సత్తెనపల్లి లోని " సేఫ్ ఫార్మసీ" నందు తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. కేంద్రం సుముఖంగా ఉందని, అనుమతి లభిస్తే ఇంజక్షన్ల కొరత చాలా వరకు తీరుతుందని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, స్వీయ రక్షణ చాలా అవసరమని తెలిపారు. మీడియాలోని కథనాలు చూసి భయాందోళన చెందవద్దని ఎంపీ గారు కోరారు.

## అంబులెన్స లను ఆపటం దారుణం



సత్తనపల్లి, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే అంబులెన్స లను ఆపటం దారుణం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహనరెడ్డి గారు చొరవ తీసుకుని ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసి ఆంద్ర వాళ్ళ ప్రాణాలు కాపాడాలి...... సత్తెనపల్లి పట్టణ బీజేపీ నాయకులు.... ఈ రోజు ఉదయం 11 గంటలకు సత్తెనపల్లి పట్టణ బీజేపీ కార్యాలయం అయిన తాడువాయి రాములు భవన్ లో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ప్రధాన అంశము ఏమిటిఅంటే ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వెళ్ళే అనేక సరిహద్దు ప్రాంతాల్లో అంబులెన్సు ఆపటం దారుణం అని కొందరు మరణించడం జరిగింది. అనేక మంది పడిగాపులు కాస్తున్న తెలంగాణ పోలీసులు ఆపటం దారుణం అని,గౌరవ ఉన్నత న్యాయస్థానం కూడా ప్రశ్నించింది, అయినా కూడా సర్క్యులర్ జారీ చేశాము అని అంటున్నారు ఏది ఏమైనా ఈ విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి చర్యలు సరికాదన్నారు. వెంటనే గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు మాట్లాడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం చేయాలని అని బీజేపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు శ్రీనలబోతు వెంకటేశ్వర్లు, బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి బొడాల సీతాదేవి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఛందోలు వెంకట మల్లికార్జునరావు, బీజేపీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు శ్రీ పేరిపొగు విక్టర్, బీజేపీ నాయకులు శ్రీ దమ్మలా పాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల లో 500 పడకలతో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాట్లు పూర్తి




పిడుగురాళ్ల. మే 14, ప్రజాపాలన ప్రతినిధి: పిడుగురాళ్ల సాయి తిరుమల ఆక్సుర్డ్ పాఠశాలలో 500 బెడ్ల తో కోవిడ్ సెంటర్ ఏర్పాట్లు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు గురజాల ఆర్డీవో పార్థసారథి తెలిపారుకరోనా సెకండ్ వేవ్ ఉధృతంగా వున్న నేపథ్యంలో ఆస్పత్రులలో బెడ్ లు దొరక్క ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన గౌరవ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పల్నాడులో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారని తెలిపారు. ఈ నేపథ్యంలో గౌరవ జిల్లా కలెక్టర్ పిడుగురాళ్ల లో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు ఆర్డిఓ తెలిపారు. నలుగురు డాక్టర్ల నిరంతర పర్యవేక్షణలో కోవిడ్ కేర్ సెంటర్ నడపబడుతుందని ఆర్డీవో పార్థసారథి తెలియజేశారు.

## నిరాడంబరంగా రంజాన్ వేడుకలు:

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు పట్టణంలో శుక్రవారం రంజాన్ పర్వ దిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. కరోనా ప్రభావం వల్ల ఈద్ గా మైదానం బోసి పోయింది. భక్తులు మసీదు లకు ఇండ్లకు పరిమిత మయ్యారు.దాన ధర్మాలు సాదా సీదాగా జరిగాయి.

## రంజాన్ శుభాకాంక్షలు:ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు,మే 14, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు అందరికీ స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య శుక్రవారం ఒక ప్రకటన లో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం,దివ్య చింతనల కలయికే రంజాన్. దివ్యఖురాన్ అవతరించిన ఈ శుభ సందర్భంలో అల్లాహ్ దీవెనలతో మన దేశం మరియు మన రాష్ట్రం ఈ కరోనా మహమ్మారి నుంచి విముక్తి పొంది ప్రతి ఒక్కరూ ఆనంద- సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు.

### ధనీ ఆధ్వర్యంలో 25 లక్షల కుటుంబాలకు ఉచితంగా కోవిడ్ సంరక్షణ మందుల పంపిణీ

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : ఇండియాబుల్స్ గ్రూప్ యొక్క ధనీ యాప్ రూ. 90 కోట్ల విలువైన 25 లక్షల ఉచిత కోవిడ్ సంరక్షణ ఆరోగ్య కిట్స్ ని పంపిణీ చేయడం ప్రారంభించింది. దీనివల్ల 50 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రతి కోవిడ్ సంరక్షణ ఆరోగ్య కిలో ఇద్దరు వ్యక్తులకు కావలసిన రోగ నిరోధక మందులు ఉంటాయి. ఈ సందర్భంగా ధనీ హెల్త్ కేర్ ప్రెసిడెంట్ నిఖిల్ చారీ మాట్లాడుతూ "రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికీ ఈ కిట్ సహాయపడుతుంది. ఏ వ్యక్తికైనా జ్వరం, దగ్గు లేదా గొంతు ఇన్ఫెక్షన్ లాంటి లక్షణాలు ఏవైనా కలిగితే కోవిడ్ కి ప్రారంభ సంక్షణగా ఈ మందులు ఉపయోగించవచ్చు. ఉచిత వీడియో కన్సల్టేషన్ కోసం ధనీ డాక్టరుతో కూడా ప్రజలు ఏదైనా సహాయం కోసం కనెక్ట్ అవ్వవచ్చు" అని తెలిపారు.

## గ్రామ/వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న,సే వా వజ్ర పురస్కారాలు



పెనుగంచిప్రోలు14మేప్రజాపాలన: జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామ/వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాల సత్కార కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు మండలం ప రిధిలో5సేవామిత్ర(30వేలు), 1జక్కలూరి. పుల్లయ్య (ముండ్లపాడు),2.గొర్రెముచ్చు వెంకట నరసింహారావు (నవబుపేట) ,3.దేవిశెట్టి వాసు గోపి(నవబుపేట), 4. కరగంటి. మధుబాబు (వెంకటాపురం) ,సేవారత్న(20వేలు),1. నంద్రు అజయ్ు(అనిగండ్లపాడు),2.పాటకోటి ప్ులల్లారావు (గ్ువమ్మడి ద్ుర్ు), 3.గోళ్లమూడి.దీపిక(నవబుపేట ),4. పసుపులేటి శ్యాం ప్రసాద్(నవబుపేట), పులగం త్రివేణి(వెంకటాపురం) పురస్కారాలు జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా తో కలిసి జగ్గ య్యపేట ఎమ్మెల్యే శ్రీసామినేనిఉదయభాను,మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరావు అందజేశారు, ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎండిఓ బి రాజు, వా లెంటర్లు పాల్గొన్నారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది

Continue Page No. 2

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 15, మే 2021

# కరోనా నేర్పుతున్న కఠిన పాఠాలు

గతఒకటిన్నర సంవత్సరాలు (2019-2021) మానవాళి చరిత్రలోనే అత్యంత విషాదకరమైన రోజులు. ఎవ్వరిని పలకరించినా తాము సంతోషంగా ఉన్నామని అనడం లేదు. ఏ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక సమస్యలు లేని వారు కూడా సంతోషంగా లేరు. బహుశా ఒక దుఃఖభరిత సమాజంలో ఒంటరి మనిషి ఆనందంగా జీవించడం సాధ్యం కాదు అనే సత్యాన్ని కరోనా మన జీవిత అనుభవంలోకి తీసుకొచ్చింది. అంతా సాఫీగా ఉన్నప్పుడు వ్యక్తికి సమాజానికి ఉండే సంబంధం గురించి ఇంత స్పష్టమైన అవగాహన ఉండేది కాదు. మనిషి జీవితానికి అర్థం చేకూర్చేది చుట్టూ ఉండే మనుషులే. సమాజంతో ప్రమేయం లేకుండా వ్యక్తిగతంగా తన జీవితానికి ఒక లక్ష్యాన్ని, అర్థాన్ని నిర్దేశించుకోవడం వ్యక్తికి సాధ్యం కాదు. ఈ జీవిత సత్యం అర్థం చేసుకోవడానికి మానవాళి ఒక సంక్షుభిత అనుభవం నుంచి ప్రయాణం చేయవలసి వచ్చింది. ఈ పాఠం అందరు నేర్చుకున్నారని కచ్చితంగా చెప్పలేము. కానీ కాస్త స్వానుభవం మీద స్పందించగలిగిన వారికి ఇది అవగాహనలోకి వచ్చి ఉంటుంది. మనుషులను కలవడం లేదని, స్నేహితులతో సమయం గడిపే అవకాశమే లేకుండా పోయిందని అందరూ ఫీల్ అవుతున్నారు. ఇక సమాజంలో నిరంతరం ఏదో ఒక లక్ష్యం కోసం పని చేస్తున్న సామాజిక మనుషులకు ఇదొక దుర్భర కాలం. సమాజంతో నిరంతరం సంభాషిస్తూ, సామాజిక సమస్యల గురించి సతమతమయ్యే వాళ్ళను కరోనా తుపాకి పట్టుకొని ఇంట్లో కూర్చోబెట్టింది. మనుషులందరినీ ఏదో ఒక ఆందోళన, భయం, అనిశ్చిత వాతావరణం కమ్ముకున్న కాలమిది. ఎన్ని సమస్యలున్నా కరోనా పూర్వకాలం గుర్తుకు తెచ్చుకుంటే మళ్ళీ అలాంటి రోజులు వస్తాయా, అలాంటి కాలం తిరిగి రావాలనే ఒక ఆకాంక్ష మనుషుల్లో మెదులుతున్నది. ఇదే బహుశా సమాజానికి వ్యక్తికి ఉండే అవినాభావ సంబంధం. ఇది ఒక తాత్విక పాఠమైతే మొత్తం అభివృద్ధి నమూనా గురించి కరోనా కొన్ని విలువైన పాఠాలనే నేర్పుతున్నది. నియోలిబరలిజం వంటి అభివృద్ధి నమూనాలోకి ప్రభుత్వాలు ప్రవేశించాక ప్రపంచ దేశాలు తమ ఆర్థికవ్యవస్థ మీద లేదా తమ ప్రజల జీవితం మీద పట్టు కోల్పోయాయి. రెండు మూడు దశాబ్దాలుగా రాజ్యం పాత్రను కుదించాలని ప్రపంచబ్యాంకు 1997లో ప్రచురించిన ఒక విధానపరమైన డాక్యుమెంటులో చాలా బలంగా ప్రతిపాదించింది. ఆ బాట పట్టిన రాజ్యాలు ప్రభుత్వ ఉద్యోగులను లక్షల సంఖ్యల్లో తగ్గించడం, చాలా ఆర్థిక కార్యక్రమాల నుంచి తప్పుకోవడం, సంక్షేమానికి కేటాయించే బడ్జెట్ తగ్గిస్తూ, సంపదను కార్పొరేట్లకు చెందేలా పాలనా వ్యవస్థను 'సంస్కరించారు'. కరోనా ఒక్కసారిగా దాడి చేయడంతో కార్పొరేట్లు ఆ దాడిని రాజ్యాలే ఎదుర్కోవాలని తప్పించుకున్నాయి. కరోనా వల్ల బాధ్యతారహితమైన రాజ్యం మీద విపరీతమైన ఒత్తిడి పెరిగింది. బల ప్రయోగానికి అలవాటు పడ్డ దేశాధినేతలు దిక్కు తెలియని స్థితిలోకి నెట్టబడ్డారు. సరిపోయినన్ని ఆసుపత్రులు లేక, డాక్టర్లు లేక, నర్సింగ్ యంత్రాంగం లేక, మందులు లేక, అన్నింటికీ మించి ప్రాణప్రదమైన ఊపిరికి ఊపిరైన ప్రాణవాయువు అందుబాటులో లేక, వేలాదిమంది కళ్ళముందరే చనిపోతుంటే పాలకులు తమ మానవత్వాన్ని కోల్పోయారా అనిపిస్తోంది. ఆరోగ్యం లాంటి ఒక అత్యవసర సేవను మార్కెటుపరం చేయడం ఎంత సంక్షోభానికి దారితీసిందో సులభంగానే తెలిసిపోతోంది. వైద్యం లాంటి సేవలను ఎవ్వరు ఎంత ఒత్తిడి చేసినా ప్రైవేటీకరించకూడదని బలంగా ప్రస్తావించిన వాళ్ళు ఉన్నారు. ఆ వాదన వినడానికి పాలకులు ఏ మాత్రంగా సిద్ధంగా లేరు. ఏ మాత్రం రాజకీయ, ఆర్థికశాస్త్ర అవగాహన ఉన్న వాళ్ళకైనా ఇది చాలా సులభంగా అర్థమౌవుతుంది. అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా పరిగణిస్తున్న అమెరికాలో లక్షలాది మంది చనిపోతుంటే నియోలిబరలిజం సృష్టించిన ట్రంప్ లాంటి నాయకులు బాధ్యాతారహితంగా ప్రవర్తించారు. నియంతృత్వ ధోరణులున్న అన్ని సమాజాల్లో ఇదే జరిగింది. నియోలిబరలిజానికి నియంతృత్వానికి చాలా దగ్గరి సంబంధముంది. శవాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నా, నిర్బంధ చట్టాలను తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ప్రయోగిస్తూ వేధించే పాలనను మనమేమందాం! నియోలిబరలిజం ప్రణాళిక అభివృద్ధిని అంగీకరించదు. బలప్రయోగం, నిర్బంధ చట్టాలు లేకుండా నియోలిబరలిజం అమలు సాధ్యం కాదు. ఈ ధోరణికి కర్మ సిద్ధాంతం బాగా దోహదపడుతుంది. కాని కరోనాలాంటి సంక్షోభానికి ప్రణాళికబద్ధ విధానాలు లేకుండా పరిష్కారాలు సాధ్యం కావు. ఏమీ తోచక లాక్‌డౌన్ లాంటి చర్యలు తీసుకుంటే, లక్షలాది వలస కూలీల జీవితం అస్తవ్యస్తంగా మారింది. ఇక మూడవ పాఠం: శాస్త్రీయజ్ఞానాన్ని ఆస్తిగా మార్చి మేధోహక్కు ద్వారా మానవ జ్ఞానాన్ని ప్రైవేటుపరం చేయడం ఎలాంటి దుష్పరిణామాలకు దారితీస్తుందో చూస్తూనే ఉన్నాం. మానవచరిత్రలో 20వ శతాబ్దం ఆరంభం వరకు జ్ఞానం సర్వ మానవాళి ఉమ్మడి సంపదగా పరిగణించబడేది. నిజానికి జ్ఞానం సామాజికమే. ఏ ఒక్కరు కొత్త జ్ఞానాన్ని సృష్టించలేరు. ఒక గొప్ప ఆవిష్కరణ వెనక వేలాది శాస్త్రజ్ఞుల కృషి ఉంటుంది. ఆ కృషి పరిపక్వమై ఏదో ఒక శాస్త్రవేత్త ద్వారా ఆవిష్కరించబడుతుంది. ఈ ఉమ్మడి కృషిని ఒక శాస్త్రవేత్తకు లేదా ఏదో ఒక సంస్థకు ఆపాదించి దాని మీద మేధోపరహక్కుల పేర జ్ఞానాన్ని ఆస్తిహక్కుగా పరిగణించడం వల్ల ఇవ్వాళ కరోనాకు మందులు కనుక్కున్నా అవి మొత్తం మానవాళికి అందుబాటులోకి రాలేకపోతున్నాయి. ఆ జ్ఞానాన్ని అందరి సంపదగా పరిగణించి ఉంటే కనుక్కున్న ఔషధాన్ని అన్ని దేశాల్లో తయారు చేసుకునే సౌలభ్యం ఉండేది. భారతదేశం, దక్షిణాఫ్రికా లాంటి దేశాలు మేల్కొని దీనికి పరిష్కారాన్ని సూచిస్తే ప్రపంచ దేశాలు వెల్లవెల్లగా సానుకూలంగా స్పందిస్తున్నవి. జ్ఞానాన్ని ప్రైవేటు హక్కుగా పరిగణించడం ప్రపంచానికి ప్రమాదమని సామాజికపరంగా ఆలోచించేవారు హెచ్చరించినా దానిని పట్టించుకున్న నాథులు లేరు. ఇప్పుడు కరోనా సంక్షోభం శాస్త్రీయజ్ఞానాన్ని ఉమ్మడి సంపదగా భావించాలనే ఒక పాఠాన్ని అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ముందు పెట్టింది. కరోనా ఒక రహస్య ఏజెంటుగా ఎవరిలో దాగుందో తెలియదు. దీనికి క్రిమినల్ లక్షణాలున్నాయి. అందుకే ఒకరు మరొకరిని కలవడానికి భయపడుతున్నారు. అన్ని మానవ సంబంధాలు సాలెగూడులో చిక్కుకుపోయాయి. అట్లని తిరగడం లేదా అంటే బాధ్యతారహితంగా ఏ జాగ్రత్తలు తీసుకోకుండా తిరుగుతున్నవారు చాలా మందే ఉన్నారు. భయాన్ని పెంచడం తప్ప, ప్రజలలో అవగాహణ కల్పించే సుగుణం మన మీడియాకు లేనే లేదు. తన వ్యక్తిగత తప్పిదం ఇతరులకు హాని చేస్తుంది అనే ఎరుక లేకపోవడం, సామాజిక బాధ్యత అనే ఒక విలువ సమాజంలో లోపించడం వల్ల, ఎంత ప్రమాదమో మనం చూస్తున్నాం. ఆ మాటకు పాశ్చాత్య దేశాల్లో రాజ్యం చేసే సూచనలను తమ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరమని కూడా భావిస్తున్నారు. ఇది వ్యక్తిని సమాజం నుంచి విడగొట్టడం వల్ల వచ్చిన ఉపద్రవం. వ్యక్తిని సమాజాన్ని సమ్మిళితం చేయడం ఎలా అన్నది ఒక పెద్ద సవాలుగా మారింది. మొత్తం సమాజ శ్రేయస్సు గురించి, మనుషులు అందరూ సుఖంగా జీవించడం గురించిన ఒక స్వప్నం మనుషులందరిలో వికసించకపోతే రాబోయే కాలం మరింత అమానుషంగా, అమానవీయంగా మారే ప్రమాదపు అంచున మనం చిక్కుకుపోయాం. వ్యక్తిని సమాజం నుంచి విడగొట్టడం వల్ల మానవ సమాజం చాలా మూల్యాన్ని చెల్లించుకుంటున్నది. రాబోయే తరాలన్నా ఈ అనుభవం నుంచి మానవీయ, ఉదాత్త విలువలను రంగరించి పాఠాలు నేర్చుకోకపోతే భవిష్యత్తులో కరోనా కంటే మరింత భయానక జబ్బును ప్రకృతి విసిరితే, మానవాళి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.

## యాంటీబాడీస్

ఒక్కసారి
ఆత్మీయంగా పలకరిస్తే
ఏకాంత కుహరాలు
వెలుగు సీమలుగా విచ్చుకుంటాయి.
'హల్లో' అనే ఒక్క మాటతో
ఉల్లాస వీచికలు జాగృతమౌతాయి.
టీకాలు మాత్రమే కాదు
ఒక్క స్నేహితుని పరామర్శ చాలు
మందు బిళ్లలు ఎలాగూ తప్పదు
రోగ విజేతలీ స్వాస్థ్య వచనాలు.
ముఖం నిండా ప్రేమను నింపుకొని
'ఫికర్ చెయ్యకు బిడ్డా' అని చూడు
ఎక్కడెక్కడి యాంటీబాడీలో
లోపల లైనుకట్టి
యుద్ధానికి సన్నద్ధమౌతాయి.
తల తిరుగుడు వైరస్‌కు
విరుగుడు కొంత అవసరం.
ఓపిక వుంటే కాస్సేపు ఘంటసాలను విందాం.
పుట్టినప్పటి నుంచి
మన ఊపిరిలో ఊపిరి
మన రుధిరంలో కలిసిన సంగీత ఝరి.
ఆయన గొంతును మరోసారి
మన మనసు పొలాల్లో చల్లుకుందాం.
కాస్సేపు
స్వరరాణి లతా మంగేష్కర్
రాగలతికలను
హృదయానికి చుట్టుకుందాం.
తాజమహల్‌ను కరిగిస్తే
రఫీ గొంతులో పాటవుతుంది
కనులు మూసుకొని
ఓసారి ఆస్వాదిద్దాం.
బంగారూ!
కంగారు వద్దు.
రక్తం నిండా
ప్రణయశక్తిని కలుపుకుందాం.
ఆనందమే అసలైన ఆక్సిజన్.
ధైర్యం వొట్టి ఆహార్యం కాదు
మూలమూలల
దుమ్ము దులిపే బహుళకార్యం.
తలుచుకుంటే
యాంటీబాడీస్
చల్తీ కా నామ్ గాడీస్ అవుతాయి.
పైగా ఇవి ఉచితం
జీవన తరళహారానికి
భావోజ్వల రత్నఖచితం.

...భా

# విజ్ఞానం దేశానిది, లాభాలు కార్పొరేట్లకా?

కరోనా వ్యాక్సిన్ తయారీలో పరిశోధనలు చేసి విజయవంతమైన కంపెనీలు లాభాలు కోరుకోవడంలో తప్పు లేదు. అన్యాయం కూడా కాదు. ఇప్పటి ప్రపంచ పేటెంట్ చట్టాల ప్రకారం పరిశోధనకు కోట్ల రూపాయలు వెచ్చించిన కంపెనీలు, తాము ఉత్పత్తి చేసిన వాక్సిన్లు, లేదా తమ అనుమతితో ఉత్పత్తి అయిన వాక్సిన్లలో రాయల్టీ కోరుకోవడంలో కూడా అన్యాయం లేదు. మననెత్తిన బ్రిటిష్‌వాడు వదిలేసిపోయిన అనేకానేక చట్టాల్లో పేటెంట్ చట్టం ఒకటి. తన పరిశోధన ఫలితమైన వస్తువులను అమ్మడం ద్వారా వచ్చిన లాభాలను ఆ పరిశోధకుడికే పరిమితం చేయడాన్ని పేటెంట్ హక్కు ఇవ్వడం అంటారు. ఈ ప్రయోజనం ఇచ్చినందుకు ప్రతిఫలంగా పేటెంట్ సొంతదారు తన పరిశోధనా పరిజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయాలి. అందువల్ల ఎవరైనా కొత్త పరిశోధకులు శోధించి అంతకన్న గొప్ప పరిజ్ఞానం కనిపెట్టే వీలు ఏర్పడుతుంది. ఇది పేటెంట్ లక్ష్యం. పేటెంట్ చట్టాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవాలన్న మంచి ఆలోచనతో న్యాయమూర్తి ఎన్ రాజగోపాల అయ్యంగార్ నేతృత్వంలో ఒక కమిటీ వేశారు. అన్నీ పరిశీలించి ప్రాసెస్‌కు పేటెంట్ ఇవ్వవచ్చు గానీ ప్రోడక్టు పేటెంట్ కూడదని కమిటీ 1970లో సూచించింది. ఒక వస్తువును ఒక ప్రక్రియ ద్వారా తయారుచేసిన వారికి పేటెంట్ ఇచ్చి, ఆ పద్ధతిని మరొకరు ఎవరూ అనుకరించకుండా నిరోధించడం ప్రాసెస్ పేటెంట్ అంటే. లాభాలను పదేళ్లపాటు ఈ కంపెనీకి మాత్రమే ప్రత్యేకిస్తారు. ఉత్పాదిత వస్తు పేటెంట్ లేకపోవడం వల్ల ప్రయోజనం ఏమంటే పరిశోధకులు శ్రమించి ఇతర విధానాల ద్వారా ఆ వస్తువును సులువుగా ఉత్పత్తి చేసే టెక్నిక్‌ను కనిపెట్టవచ్చు. దీనివల్ల మన దేశంలో ఫార్మా పరిశ్రమ, జనరిక్ మందుల ఉత్పాదన విస్తారంగా పెరిగింది. ప్రపంచ మార్కెట్‌లో మన ఫార్మా కూడా పోటీలో నిలబడింది. ఒక్క చిన్న పాలసీ మార్పు దేశానికి ఎంత ప్రయోజనకరంగా పరిణమిస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. 1970లో ఈ విధంగా చట్టం తెచ్చుకున్న తరువాత మన ఫార్మా అద్భుతమైన ప్రగతి సాధించింది. కాని 1994%--%-95లో ప్రపంచీకరణ చర్చలు ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రతిపాదనలు దీనికి వ్యతిరేకంగా ఉన్నాయి. వారు ప్రాసెస్ పేటెంట్‌తో పాటు ప్రొడక్ట్ పేటెంట్ కూడా ఇవ్వకపోతే పరిశోధనలకు ప్రోత్సాహం ఉండదని ఒత్తిడులు తెచ్చారు. భారత్ కూడా ఆ బ్లాక్ మెయిల్‌కు తలొగ్గక తప్పలేదు. మనకు ఈ మధ్యలో ఎయిడ్స్ అనే మహమ్మారి వచ్చి మానవుల మనుగడనే సవాల్ చేసింది. దాన్ని భారత్ విజయవంతంగా తట్టుకోగలిగింది. దానికి కారణం పేటెంట్ చట్టాల్లో మార్పులు వెంటనే అమలులోకి రాకపోవడమే. భారత్ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరలకు ఎయిడ్స్ మందులు తయారు చేయగలిగింది. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరోనా మృత్యువు కరాళ నృత్యం చేస్తుంటే కరోనా వ్యాక్సిన్ అసమర్థ నేతల, వాణిజ్య శక్తుల చేతుల్లో బందీగా మిగిలిపోయింది! 2020లో మనం వాక్సిన్ లేక కొట్టుమిట్టాడుతూ ఉంటే ఆనాటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండు బిలియన్ డాలర్లు ఇచ్చుకుని వాక్సిన్ తయారీ సంస్థలతో ముందస్తు ఒప్పందాలు చేసుకుని తమ దేశ జనాభాకు సరిపోయేంత వాక్సిన్ కొన్నారు. అమెరికాలో అందరికీ టీకా ఇచ్చుకోవడం కూడా పూర్తి అయింది. మనమూ ఉన్నాం. మనదేశం లోని ప్రభుత్వ సంస్థే వ్యాక్సిన్ తయారయ్యే విజ్ఞానం కనిపెట్టినప్పటికీ తగినంతగా దాని ఉత్పాదన చేతగాని అప్రయోజక విధానాలతో చతికిల పడిపోయాం. మొత్తం అమెరికా జనాభాకు వ్యాక్సిన్ వేసుకున్న తరువాత వారికి దానితో పని లేదు. అధిక ధరకు విదేశాలకు అమ్ముకోవచ్చు. విధి లేక కొనుక్కునే దుర్దశలో భారత్ వంటి అనేక దేశాలు ఎదురుచూస్తుంటాయి. అమెరికా వంటి అనేక అగ్రరాజ్యాలలో ప్రైవేట్ కంపెనీల పేటెంట్ వ్యాక్సిన్లతో లాభాలు సంపాదించడానికి సంసిద్ధంగా ఉన్నాయి. పేటెంట్ నుంచి కరోనా వాక్సిన్‌కు మినహాయించాలని భారత్, దక్షిణాఫ్రికా సహా 100 దేశాలు ఒత్తిడి తెస్తే అమెరికా అధ్యక్షుడు అందుకు అంగీకరించారు. కాని కథ దాంతో సుఖాంతం కాలేదు. అనేకానేక దేశాలు ఒప్పుకుంటే తప్ప మినహాయింపు రాదు. ఏ ఒక్కదేశం వీటో చేసినా ఈ కృషి అంతా వృథా అవుతుంది. పేటెంట్ చట్టాలను ప్రపంచీకరించినపుడు అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా కరోనా వంటి మహమ్మారి విజృంభించే దశలో ప్రభుత్వం, ఇతరులు పేటెంట్ పొందిన వస్తువును ఉత్పాదన చేసేందుకు కంపెనీలకు కంపల్సరీ లైసెన్స్ ఇచ్చే అధికారం సంపాదించుకున్నారు. దీని వల్ల అందరికీ ఔషధాలు అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంటుంది. కరోనా కాలం కంటే ఈ మినహాయింపు వాడుకోదగిన సందర్భం మరేది ఉంటుంది. కాని ఇంతవరకు ఈ మినహాయింపును జన సంక్షేమం కోసం వాడే ప్రజానుకూల ప్రభుత్వాలే లేవు. వాక్సిన్ ఉత్పత్తి చేసే రెండు సంస్థలు ఉన్న హైదరాబాద్, పూణె నగరాలకు ప్రధాన మంత్రి ప్రత్యేక విమానంలో వచ్చి వారితో మాట్లాడినపుడు, ఆహా ఎంత ప్రోత్సాహం లభిస్తున్నది అని ప్రజలు సంతోషించారు. కాని జరిగింది మరొకటి. మన 137 కోట్ల జనాభాకు రెండు డోసులు అంటే దాదాపు 280 కోట్లు లేదా 300కోట్ల డోసులు కావాలి. పూనావాలా సీరం సంస్థ ఏటా వందకోట్లు, హైదరాబాద్‌లో భారత్ బయోటెక్ 70 కోట్లు మాత్రమే తయారు చేయగలుగుతాయని ముందే తెలుసు. అవి మనకు సరిపోవనీ తెలుసు. కాని ఉత్పత్తి పెంచడానికి ఏ చర్యలూ తీసుకోకపోగా, 6 కోట్లకు పైగా డోసులు ఎగుమతి చేసుకున్న ఘనత పాలకులది. ఈ లెక్కన మనదేశంలో అందరికీ వాక్సిన్ 2024లో కూడా అందడం కష్టం. ఈ లోగా మూడో వేవ్ కూడా వస్తే ఈ దేశానికి ఎవరు దిక్కు? ఇక అసలు కథ. మన భారతదేశంలో




కరోనా వ్యాక్సిన్ తయారుచేసింది ఎవరో కాదు ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ అనే ప్రభుత్వరంగ సంస్థ. ఆ పరిజ్ఞానాన్ని వాడుకుని భారత్ బయోటెక్ వారు కోవాగ్జిన్ తయారు చేస్తున్నారు. వచ్చిన లాభాల్లో అయిదుశాతం రాయల్టీ ఐసిఎంఆర్‌కు ఇవ్వాలని ఒప్పందం. సీరం వారు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తయారుచేసిన వ్యాక్సిన్‌ను భారత్‌లో తయారుచేయడానికి ఒప్పందం చేసుకున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కూడా ఇంగ్లాండ్ లోని ప్రభుత్వ సంస్థే. ప్రైవేటు దుకాణం కాదు. మనదేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాక్సిన్ తయారుచేయగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. మహారాష్ట్రలో హాఫ్కిన్ బయో ఫార్మాస్యూటికల్ కార్పొరేషన్, జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు వారి ఇండియన్ ఇమ్యూనలాజికల్ లిమిటెడ్, భారత బయోటెక్నాలజీ విభాగానికి చెందిన భారత్ ఇమ్యూనలాజికల్స్ అండ్ బయోలాజికల్స్ లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ సంస్థలు వాక్సిన్ తయారు చేయడంలో నిష్ణాత సంస్థలు. కేంద్రప్రభుత్వానికి గానీ ఐసిఎంఆర్‌కు గానీ వీటిని ఉపయోగించుకోవచ్చన్న విషయమే గుర్తు లేదు. వారికి ప్రైవేటురంగంలో ఉన్న అనేకానేక సంస్థలు కూడా కనిపించలేదు. తెలుసుకోవాలనీ అనిపించలేదు. భారత్ బయో, సీరం సంస్థలతో సహా వీటన్నిటితో కూడా వ్యాక్సిన్ తయారు చేసే పరిజ్ఞానాన్ని ఐసిఎంఆర్ ఎందుకు పంచుకోలేదో తెలియదు. ఇవ్వన్ని కలిసి వ్యాక్సిన్ ఉత్పత్తి చేస్తే మనదేశ ప్రజలందరికీ ఇవ్వడమే గాకుండా పేదదేశాలకు ఉచితంగా ఇచ్చి, ఇతర దేశాలకు లాభంతో అమ్ముకునే అవకాశం ఉండేది కదా. ఐసిఎంఆర్ పరిజ్ఞానంతో తయారయ్యే వ్యాక్సిన్‌ను తక్కువ స్థాయిలో, ఆక్స్‌ఫర్డ్ వారి వ్యాక్సిన్‌ను సీరం సంస్థ నుంచి ఎక్కువ స్థాయిలో కొనుక్కోవాలనేది అమాయకమైన ఆలోచనా? సీరం నుంచి ఏటా సగం అంటే యాభై కోట్ల వ్యాక్సిన్లను 150 రూపాయలకు ఒక డోస్ చొప్పున కొనే కేంద్ర ప్రభుత్వంవాటిని ఎవరికిస్తుంది, ఏం చేసుకుంటుంది? వారి అధీనంలో ఉన్న కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలలో పంచుతుందా? లేదా నచ్చిన రాష్ట్రానికి ఇస్తుందా? మిగతా సగం కోటాను రాష్ట్రాలు రెట్టింపు ధరకు ఎందుకు కొనాలి? ఇది ప్రజల డబ్బు కాదా? వీరికి వచ్చే కరోనా విశిష్టమైనదా? ప్రైవేట్ వారికి ఇదే ఔషధాన్ని 600 నుంచి 1200కు సీరం ఎందుకు అమ్ముకోవాలి? కరోనా వైరస్‌ను లాభాల కోసం వాడుకోవడానికి కంపెనీలు ఉత్సాహంగా ఉంటే, వారికి వేల కోట్ల ప్రయోజనాలు చేకూర్చడానికి అంతకన్నా ఉత్సాహంగా ప్రభుత్వం పని చేయడమా? ఇంత ప్రజావ్యతిరేక, రాజ్యాంగ నియమభంగకరమైన, బాధ్యతారహితమైన వ్యాక్సిన్ విధానాన్ని జనం పైన రుద్దుతున్న కేంద్రప్రభుత్వాన్ని ఏమనాలి?

# కోర్టులు ఆదేశమా.. అభ్యర్ధనా ..?

కోవిడ్ కల్లోలంలో తమకు నచ్చినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఉతికి ఆరేస్తున్నాయి. ఒకే ఒక విషయంపై ప్రభుత్వాలు ఇంతగా ఇబ్బంది పడిన ఘట్టాలు గతంలో ఎన్నడూ లేవు. ఇదేదో ఆషామాషీ సంగతి అయితే ప్రభుత్వాలు దులిపేసుకుని ఉండేవి. కానీ ప్రజల ముందు పరువు పోతోంది. న్యాయస్థానాలు చేస్తున్న వ్యాఖ్యలు భవిష్యత్తులో ప్రజా న్యాయస్థానమైన ఎన్నికల్లో ప్రభావితం చూపుతాయేమోననేదే వాటి బెంగ. అదే ప్రభుత్వాలను ఉలికి పడేలా చేస్తోంది. అటు ఢిల్లీ నుంచి ఇటు తెలంగాణ వరకూ సుప్రీం కోర్టు నుంచి హైకోర్టుల వరకూ ఒకటే చీవాట్లు. ప్రభుత్వాల నిష్క్రియా పరత్వం ప్రజల ప్రాణాలు తీస్తున్నదని న్యాయస్థానాలు చెప్పకనే చెబుతున్నాయి. సకాలంలో సరైన రీతిలో ప్రభుత్వాలు స్పందించడం లేదు. కరోనా కట్టడి చర్యలూ అంతంతమాత్రమేనని న్యాయస్థానాలు ఘాటుగానే వ్యాఖ్యానిస్తున్నాయి. ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండే కొద్దీ ప్రజల్లో మరింతగా పలచనై పోతున్నాయి. పైపెచ్చు కోర్టులు తీర్పులతో సంబంధం లేకుండానే విచారణలో భాగంగా చేస్తున్న వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి. అవే ప్రజల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. అఫిడవిట్లు, డెడ్ లైన్లు, ప్రత్యేక కమిటీలు ఎన్ని విధాలుగా వీలైతే అంతగానూ న్యాయస్థానాలు ప్రయత్నిస్తున్నాయి. అయినప్పటికీ దున్నపోతు మీద వాన కురిసిన చందాన్నే తలపిస్తున్నాయి ప్రభుత్వాలు. ఆక్సిజన్ సరఫరా మొదలు కోవిడ్ వాక్సిన్ల ధరలు, సరఫరా తీరు వరకూ అన్నిటినీ సుప్రీం కోర్టు తప్పు పడుతోంది. కనీసం కామన్ సెన్స్ తో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించలేదని స్పష్టంగానే చెబుతోంది. దీనికి కేంద్రం ఉక్కిరిబిక్కిరవుతోంది. తప్పును అంగీకరించి దిద్దుబాటు చర్యలు తీసుకోవచ్చు. కానీ తాజాగా సర్వోన్నత న్యాయస్థానానికి ఇచ్చిన అఫిడవిట్ కేంద్ర ప్రభుత్వ అహంకార పూరిత వైఖరినే తేటతెల్లం చేసింది. కోవిడ్ విషయంలో శాస్త్రీయంగా తాము చర్యలు తీసుకుంటున్నామని న్యాయస్థానాలు జోక్యం చేసుకోకూడదంటూ కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఒకవేళ కోర్టులు జోక్యం చేసుకుంటే పర్యవసానాలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయంటూ అఫిడవిట్ లోనే కేంద్రం ప్రస్తావించింది. లేఖ రాసిన తీరు, అందులోని తీవ్రతను బట్టి చూస్తే మీరు జోక్యం చేసుకోకూడదని తెగేసి చెప్పేసింది. అంతేకాకుండా అంతర్లీనంగా మీకేం సంబంధమంటూ న్యాయస్థానానికే పరిధులు, పరిమితులు గీసినట్లు ఉందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ అసహనానికి ఈ అఫిడవిట్ అద్దం పడుతోంది. న్యాయస్థానాల సమీక్షల వల్లనే యంత్రాంగం కొంతమేరకు బాధ్యత తీసుకుంటోంది. లేకపోతే ఇప్పటికే అధిక సంఖ్యలో ప్రజలు దిక్కూమొక్కూ లేకుండా పడిపోయేవారు. రాష్ట్రాలు ఆ తాను ముక్కలే. న్యాయస్థానాలకు తప్పుడు లెక్కలు చూపించడం, ఇచ్చిన హామీలను అటక ఎక్కించడం చేస్తున్నాయి. అప్పటికప్పుడు ఏదో ఒకటి చెప్పి న్యాయస్థానాలను మభ్యపెట్టాలని చూస్తున్నాయి ప్రభుత్వాలు. తెలంగాణ ప్రభుత్వం ఈవిషయంలో హైకోర్టు నుంచి తీవ్రమైన నిరసననే ఎదుర్కొంది. కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాల్సి వస్తుందంటూ హెచ్చరించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకించి లాక్ డౌన్ వంటి విషయాల్లో మతపరమైన పండుగలను దృష్టిలో పెట్టుకుని వాయిదా వేస్తున్నారా? అంటూ న్యాయస్థానం ప్రశ్నించడం పతాకస్థాయి సన్నివేశంగా చెప్పాలి. అంతటి తీవ్రమైన వ్యాఖ్యలు ప్రత్యేకంగా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎదురవుతాయి. కానీ ఉన్నత న్యాయస్థానమే ఎక్కుపెట్టిందంటే ఆలోచించాల్సిందే. ప్రభుత్వానికి అంతకంటే అవమానం మరొకటి ఉండదు. టెస్టుల సంఖ్యను పెంచడం ద్వారా రోగ తీవ్రతను కనిపెట్టవచ్చు. కానీ వాటిని కుదించడం వల్ల వ్యాధి ఎంత వేగంగా వ్యాపిస్తుందో తెలియని అయోమయ పరిస్థితిని



ప్రభుత్వం కల్పించింది. అంతా బాగానే ఉందన్న భావన కల్పించేందుకు కేసీఆర్ సర్కారు వేసిన ఎత్తుగడ ఇది. న్యాయస్థానం తీవ్రంగా అభిశంసిస్తున్నప్పటికీ తన లెక్కలే తాను చూపిస్తోంది. మరోవైపు హైదరాబాద్ వంటి వైద్య మౌలిక వసతులున్న నగరంలోనే ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. నిజానికి ప్రజారోగ్యం విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం ప్రభుత్వాల బాధ్యత. ప్రాణాలను కాపాడటానికి ఎంతవరకైనా వెళ్లాలి. ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టాలి. కర్నూలు, హైదరాబాద్ వంటి నగరాల్లో ఆక్సిజన్ సరఫరా లేక చూస్తుండగానే ప్రాణాలు పోవడమంటే ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలి. అందుకే తప్పని సరి పరిస్థితుల్లోనే న్యాయస్థానాలు కలగచేసుకుంటున్నాయి. ఈ న్యాయ క్రియాశీలత్వాన్ని చూసి ప్రభుత్వాలు తట్టుకోలేకపోతున్నాయి. కోర్టులకు అధికారమే లేదన్నట్లుగా తమ వాదనలు వినిపిస్తున్నాయి. జీవించే హక్కు ప్రాథమిక హక్కు. దానికి పూచీకత్తు నివ్వడం న్యాయస్థానాల బాధ్యత. అందుకే నిర్లజ్జగా, బాధ్యతారాహిత్యంగా ప్రభుత్వాలు వ్యవహరించినా న్యాయస్థానాలు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాయి. అయినప్పటికీ వాటికి కొన్ని పరిమితులుంటాయి. ప్రభుత్వాలను ములుగర్రతో పొడవటమే తప్ప పని చేయించడం న్యాయస్థానాలకు కూడా సాధ్యం కావడం లేదు. ఇప్పుడు న్యాయస్థానాల జోక్యం నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వాలు సాకులు వెదుకుతున్నాయి.



## వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేటమే14(ప్రజాపాలన)ప్రజలకు సంక్షేమ ప థకాలు అందించడంలో వాలంటీర్ల సేవలు ప్రశంసనీ యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనస భ్యులు సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలోని మండ ల పరిషత్ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలోని గ్రామ/వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల సత్కార కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో 5 మంది వాలంటీర్లకు సేవా వజ్ర ( 30 వేలు ), 15 మంది వాలంటీర్లకు సేవా రత్న ( 20 వేలు ) పు రస్కారాలను జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయి బాబాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా నిస్వార్థంగా వాలంటీర్లు పనిచేస్తున్నారని ప్ర శంసించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారుని ఇం టి వద్దకే చేర్చుతూ ప్రజల మన్ననలను వాలంటీర్లు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పె నుగంచిప్రోలు, వత్సవాయి ఎంపిడిఓలు రాజు, ప్రసా ద్, సూపరింటెండెంట్ దేవరాజు, నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, చిలుకూరి శ్రీనివాసరావు, వూట్ల నాగే శ్వరరావు, ప్రోగ్రామ్ కో- ఆర్డినేటర్ పెంటి శ్రీనివాస రా వు పాల్గొన్నారు.

## బ్యాంక్ లోన్ రాలేదని వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్/అల్వాల్ : ఇంటి రెండో అంతస్తు నిర్మాణానికి బ్యాంకు రుణం తిరస్కరించిందనే కారణంతో జీవితం పై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఓల్డ్ అల్వాల్, సూర్యానగర్‌లోని చేతన్ హౌజింగ్ సొసైటీలో మాసాని స్వప్న, మాసాని శ్రీనివాస్‌రెడ్డి (40) దంపతులు నివసిస్తున్నారు. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. తన ఇంటికి రెండోఅంతస్తు నిర్మాణం చేయాలని నిర్ణయించుకున్న వారు బ్యాంక్‌లో లోన్‌కు సంబంధించిన ఫార్మలిటీస్‌ను కూడా పూర్తి చేశారు. అయితే సదరు బ్యాంక్ రుణాన్ని తిరస్కరించింది. దీంతో మనస్తాపానికి గురైన శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన భార్య స్వప్న, సోదరుడు, అద్దెకు ఉండే వారి సహాయంతో స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే శ్రీనివాస్‌రెడ్డి చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# ఆయనే ప్లస్..ఆయనే మైనస్

గుంటూరు, మే 14, :నాడు ఒక సినీ నటుడు ఎన్టీయార్ తెలుగుదేశం పార్టీకి నాదెండ్ల భాస్కర రావు కో పైలెట్ రూపంలో పెట్టిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. చివరికి పార్టీకి వెన్నుపోటు పొడిచి పెద్ద దెబ్బే కొట్టేశారు. అలాగే జరుగుతుంది అని కాదు కానీ ఆయన కుమారుడు అయిన జూనియర్ నాదెండ్ల ఇపుడు జనసేనలో మొత్తం చక్రం తిప్పుతున్నారు. పైగా ఆయన కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు. మాకూ ఒక పార్టీ అని కాపులు ఉనికిని చాటుకునే విధంగా జనసేన ఉండాలనుకుంటున్నారు. ఇక జనసేన పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న వారిలో మెజారిటీ నాయకులు కాపులే. కానీ వారందరి గొంతూ ఎక్కడా వినిపించడంలేదు. ఒక్క నాదెండ్ల మనోహర్ మాత్రమే అన్నింటా వినిపిస్తున్నారు, కనిపిస్తున్నారు అన్న విమర్శలు అయితే పవన్ చెవి దాకా వచ్చాయట.సీనియర్ రాజకీయ నేత. కాపు నాయకుడు మాదాసు గంగాధరం జనసేన విడిచి పోతూ పోతూ పవన్ కి రాసిన ఒక లేఖ పవన్ లో కదలిక తెచ్చిందని అంటున్నారు. పవన్ కి పార్టీలో ఏం జరుగుతుందో అన్నది కూడా అర్ధమవుతోంది అంటున్నారు. తాను సినిమాలో బిజీగా ఉంటూ సీనియర్ కదా అని నాదెండ్ల మనోహర్ కి పెద్ద పీట వేస్తే అదే చివరికి పార్టీలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని కూడా పవన్ భావిస్తున్నారుట. మొత్తానికి నాదెండ్ల మనోహర్ కు, పార్టీ నాయకుల మధ్యన పెను అగాధమే ఏర్పడింది అన్నది పవన్ కూడా గ్రహించారు అంటున్నారు.ఇక పవన్ పార్టీ మీద దృష్టి పెడుతున్నారు అన్న వార్తలు వస్తున్నాయి. నాదెండ్ల మనోహర్ విషయంలో ఇప్పటికీ పవన్ కి మంచి అభిప్రాయమే ఉంది. అయితే పార్టీ నేతలు ఆయన విషయంలో కొంత అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అన్న దాని మీదనే ఆయన ఆలోచిస్తున్నారు అంటున్నారు. దాంతో పార్టీ ముఖ్యులు అందరితో కూర్చుని నాదెండ్ల మనోహర్ ప్రాబ్లంని త్వరలో సెటిల్ చేస్తారు అంటున్నారు. నాదెండ్ల వంటి సీనియర్ నేత పార్టీకి అండగా ఉండడం వల్ల కలిగే లాభాలను కూడా నేతలను పవన్ వివరిస్తారు అంటున్నారు. అదే సమయంలో పార్టీలో ఒకరి వల్ల మరొకరి అవకాశాలు ఎపుడూ తగ్గిపోవు అన్న మాట కూడా ఆయన చెప్పి నేతలకు భరోసా కలిగిస్తారుట.ఇక జనసేనను వచ్చే ఎన్నికల నాటికి సిద్ధం చేయడానికి కూడా పవన్ తగిన కార్యాచరణను రెడీ చేస్తున్నారు అంటున్నారు. పార్టీలో నెలకొన్న స్తబ్దతను తొలగించడంతో పాటు నాదెండ్ల మనోహర్ తో పాటు పనిచేసే ఇతర నేతలకు కూడా కీలకమైన బాధ్యతలను అపగించాలని యోచిస్తున్నారుట. దాంతో జనసేన నుంచి కొత్త ముఖాలు కూడా ఇక పైన తమ గొంతు బలంగా వినిపించే చాన్స్ వస్తుంది అంటున్నారు. అదే సమయంలో సామాజిక సమీకరణల సమతూల్యత దెబ్బ తినకుండా కూడా పవన్ పార్టీలో కీలక చర్యలను తీసుకుంటారు అన్నది ప్రచారం అవుతోంది. మొత్తానికి నాదెండ్ల మనోహర్ పార్టీకి గుదిబండగా మారారు అని పోతున్న నేతలు బండ వేస్తూంటే ఆయన పార్టీకి అండా దండా అని పవన్ చెప్పబోతున్నారా అన్నదే జనసైనికుల మధ్య చర్చగా ఉందిట.


# రెండింటికి చెడ్డ రేవడిలా కిశోర్ చంద్రదేవ్

విజయనగరం, మే 14, :మాజీ కేంద్ర మంత్రి కిశోర్ చంద్రదేవ్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లే. ఆయన ఢిల్లీలోనే కాలం గడుపుతున్నారు. ఇటు వైపు కూడా రావడం లేదు. తనను ఆదరించిన పార్టీ కాంగ్రెస్, చివరి నిమిషంలో తనకు టిక్కెట్ ఇచ్చిన టీడీపీ రెండూ ఇబ్బందుల్లో ఉండటంతో కిశోర్ చంద్రదేవ్ రాజకీయంగా సైలెంట్ అయ్యారంటున్నారు. తన వారసురాలిగా శృతిదేవ్ ను చూడాలన్నది ఆయన ఆశ. అందుకే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోవడం లేదని కిశోర్ చంద్రదేవ్ ఇటీవల టీడీపీ అధిష్టానానికి చెప్పినట్లు తెలిసింది. కిశోర్ చంద్రదేవ్ సీనియర్ రాజకీయ నేత. రాజకీయాల్లో రాజుగానే ఆయన ఒక వెలుగు వెలిగారు. విజయనగరం జిల్లాలో రద్దయిన పార్వతీపురం లోక్ సభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. అరకు నియోజకవర్గానికి ఒకసారి ఎంపీ అయ్యారు. మరోసారి రాజ్యసభ పదవిని కూడా పొందారు. అయితే ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో జరిగినవే. కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రి పదవి కూడా కిశోర్ చంద్రదేవ్ కు ఇచ్చింది.అత్యంత నమ్మకమైన నేతగా ఉంటాడనుకుంటే 2019 ఎన్నికలకు ముందు కిశోర్ చంద్రదేవ్ టీడీపీలోకి అనూహ్యంగా వచ్చారు. ఏపీలో కాంగ్రెస్ కోలుకోలేదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. 2011 నుంచి 2014వరకూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా కిశోర్ చంద్రదేవ్ పనిచేసినా గిరిజన కుటుంబాలకు ఆయన చేసిందేమీ లేదు. దాని ఫలితమే మొన్నటి ఎన్నికల్లో రుచి చూడాల్సి వచ్చింది. అయితే తన కుమార్తె శృతి దేవ్ ను మాత్రం కాంగ్రెస్ లోనే ఉంచారు.వచ్చే ఎన్నికల్లో శృతి దేవ్ ను అరకు నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేయించాలని కిశోర్ చంద్రదేవ్ భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ ఇక భవిష?యత్ లో కోలుకోలేదు. టీడీపీపైనే కొంత ఆశలున్నా అది కూడా ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమేనని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో శృతి దేవ్ ను వైసీపీలోకి పంపేందుకు కిశోర్ చంద్రదేవ్ ప్రయత్నిస్తున్నా రన్న టాక్ వినపడుతుంది. గతంలో శృతి దేవ్ కు వైసీపీ ఆఫర్ ఇచ్చినా వద్దనుకున్నారు. ఈసారి స్వయంగా వీరే వైసీపీ లోకి వెళ్లాలని భావిస్తున్నారు. కిశోర్ చంద్రదేవ్ మాత్రం రాజకీయాలకు గుడ్ బై చెప్పి కుమార్తెను వైసీపీలోకి పంపాలన్నది ప్రయత్నం. మరి దీనికి వైసీపీ అధిష్టానం అంగీకరిస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# టీడీపీలో కనిపించని ఆ ముగ్గురు

విజయవాడ, మే 14, :టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వం తరఫున వాయిస్ వినిపించి, అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న, ప్రతిపక్షంపై సవాళ్లు రువ్విన ముగ్గురు కీలక నాయకులు ఏమయ్యారు ? ఇప్పుడు ఏం చేస్తున్నారు ? చంద్రబాబుకు అత్యంత విధేయులుగా పేరున్న ఈ ముగ్గురు కూడా.. రాజకీయంగా అంతే వేగంగా చక్రం తిప్పారు. వీరిలో ఒకరు రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, రెండు ఏపీ రాజకీయాలపై ఢిల్లీలో గళం వినిపించిన కంభంపాటి రామ్మోహన్‌రావు, మూడు సిఆర్‌డీయే మాజీ ఉపాధ్యక్షుడు, మంత్రి పొంగూరు నారాయణ. గత బాబు హయాంలో నిత్యం మీడియాలో ఉన్న వీరు.. ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు.కుటుంబరావు విషయానికి వస్తే.. ఆర్థిక శాస్త్రంబాగా తెలిసి, చార్టెడ్ అకౌంటెంట్‌గా పార్టీకి సేవలందించిన నేపథ్యంలో ఆయనకు చంద్రబాబు అనూహ్య పదవి ఇచ్చారు. ఈ క్రమంలో ఆయనను ప్రణాళికా సంఘం అనే దానిని ఏర్పాటు చేసి మరీ.. ఉపాధ్యక్షుడిని చేశారు. అంటే.. కుటుంబరావు కోసం.. కొత్త పదవిని సృష్టించారు. ఐదేళ్లు బాగానే ఉన్నప్పటికీ.. తర్వాత.. ఆయన పార్టీ కోసం అక్కరకు రాలేదు. ఆయన తనపనేదో తాను చేసుకుంటున్నారు. అయితే.. ఇటీవల చంద్రబాబు ఒత్తిడిపై.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ విధానాన్ని తప్పు బడుతు.. ప్రభుత్వంపై ఒకటి రెండు విమర్శలు మాత్రం గుప్పించారు.ఆ తర్వాత మళ్లీ సైలెంట్ అయిపోయారు. ఇక, మాజీ మంత్రి పొంగూరు నారాయణ. చంద్రబాబు కలల రాజధాని అమరావతి బాధ్యతను నెత్తిన ఎత్తుకున్న ఈయన.. సీఆర్‌డీయే వైస్ చైర్మన్‌గా కూడా చక్రం తిప్పారు. అయితే.. గత ఎన్నికల్లో పార్టీ తరఫున నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసి.. ఓడిపోయిన తర్వాత.. సైలెంట్ అయ్యారు. ఇటీవల సీఐడీ కేసులు నమోదు చేయడంతో.. తెరమీదకి వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరిగినా.. ఆయన కేవలం.. హైకోర్టులో పిటిషన్ వేసి ఊరుకున్నారు. రాజకీయంగా మాత్రం ఆయన బయటకు రాలేదు.ఇక, కంభంపాటి రామ్మోహన్‌రావు. సుదీర్ఘకాలంగా టీడీపీలో ఉన్న నాయకుడిగా ఈయనకు పేరున్నా.. పార్టీ పదవులే తప్ప.. ప్రత్యక్ష పదవులపై ఈయన పెట్టుకున్న ఆశలు ఒక్కటి కూడా నెరవేరలేదని అంటారు. ఈ కారణంగానే ఆయన సైలెంట్ అయిపోయారు. తాజాగా గళం విప్పేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. కానీ, ఈ ముగ్గురికీ చంద్రబాబు ఎంతో ప్రియార్టీ ఇచ్చారని.. వారు మాత్రం ఆశించిన మేరకు పార్టీకి, చంద్రబాబుకు కూడా ఉపయోగపడడం లేదనే వాదన అయితే.. పార్టీ వర్గాల్లో వినిపిస్తుండడం గమనార్హం.

# కేఈ రాజకీయాలకు గుడ్ బై...?



కర్నూలు, మే 14, :కేఈ కృష్ణమూర్తి పూర్తిగా రాజకీయాలకు దూరమయినట్లే కన్పిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల తర్వాత కేఈ కృష్ణమూర్తి మరింత పార్టీకి దూరమయినట్లే కన్పిస్తుంది. 2019 ఎన్నికలకు ముందే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించినా డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో తన పట్టు సడలకుండా ఆయన ప్రయత్నాలు చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం దూకుడుతో ఆయన వెనక్కు తగ్గారు. తన కుమారుడి రాజకీయ భవిష్యత్ పై ఆందోళన ఉన్నప్పటికీ టీడీపీ పరిస్థితి ఏమాత్రం బాగా లేకపోవడంతో ఆయన ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు.కేఈ కృష్ణమూర్తి బీసీ నేత. తెలుగుదేశం పార్టీలో తొలి నుంచి కీలకంగా ఉన్న నేత. పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ కేఈ కుటుంబానికి కేబినెట్ లో బెర్త్ ఖాయం. గత టీడీపీ హయాంలోనూ కేఈ కృష్ణమూర్తి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే అప్పుడు కూడా టీడీపీ నాయకత్వం పట్ల కేఈ కృష్ణమూర్తి సంతృప్తికరంగా లేరు. టీడీపీ లో జరుగుతున్న పరిణామాలు ఆయనను ఇబ్బందికి గురిచేశాయి. తనకు విలువ ఇవ్వడం లేదని గుర్తించిన కేఈ కృష్ణమూర్తి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఇటీవల చంద్రబాబు కేఈ కృష్ణమూర్తి తో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో బీసీ ఓటు బ్యాంకు టీడీపీకి దూరమయింది. దీంతో ఆయనను మరోసారి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరినట్లు చెబుతున్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన అచ్చెన్నాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించినా ఫలితం పెద్దగా లేదని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే కేఈ కృష్ణమూర్తి ని తిరిగి యాక్టివ్ చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ కేఈ కృష్ణమూర్తి చంద్రబాబు ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించినట్లు తెలిసింది. తాను ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాలేనని చెప్పినట్లు తెలిసింది. తన కుమారుడు, సోదరుల సేవలను వినియోగించుకోవాలని సూచించినట్లు చెబుతున్నారు. బీసీ ఓటు బ్యాంకు తిరిగి పొందేందుకు చేయాల్సిన పనులను ఈ సందర్భంగా కేఈ కృష్ణమూర్తి చంద్రబాబుకు సూచించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద కేఈ కృష్ణమూర్తి తాను ఇక రాజకీయాల జోలికి రానని తేల్చి చెప్పినట్లు తెలిసింది.

# ఉపాధిపై సెకండ్ వేవ్ దెబ్బ

ముంబై, మే 14, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్‌వేవ్ చాలా మంది ఉపాధిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. అయితే ఫ్యాక్టరీలకు ఆఫీసర్లు వెళ్లే డేటా తీసుకోవడం సాధ్యం కాదు కాబట్టి ఆన్‌లైన్‌లో జాబ్ సర్వే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పెరుగుతున్న కరోనా కేసుల కారణంగా జాతీయ సామాజిక-,ఆర్థిక సర్వేలు నిలిపివేయడంతో నేషనల్ జాబ్ పాలసీ తయారీ ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయి. పరిస్థితులు మామూలుస్థితికి వచ్చేదాకా ఆగడం కన్నా, క్వార్టర్లీ జాబ్ సర్వేను నిర్వహించాలని ఎన్‌డీఏ ప్రభుత్వం నిర్ణయించుకుంది. జాబ్స్‌పై కోవిడ్ మహమ్మారి ప్రభావాన్ని అంచనా వేయడానికి ఆన్‌లైన్ సర్వే ఉపయోగపడుతుందని ఆఫీసర్లు చెబుతున్నారు. వలస కార్మికులు, పనిమనుషులు, రోజువారీ కూలీలు, ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్ కార్మికుల జాబ్స్ గురించి చేపట్టాల్సిన నాలుగు సర్వేలను నిలిపివేశారు. ఐదో సర్వే అయిన క్వార్టర్లీ ఎంప్లాయ్మెంట్ సర్వే (క్యూఈఎస్) ముందుకు సాగుతుందని, అయితే ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారని ఇద్దరు ఆఫీసర్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్లో సర్వే ప్రారంభమవుతుంది. దాదాపు నాలుగు సంవత్సరాల విరామం తర్వాత క్యూఈఎస్‌ను చేపట్టారు. పెద్ద కంపెనీలు, సెక్టార్లలో జాబ్ అవకాశాలపై ఇది ఫోకస్ చేస్తుంది. ఆన్‌లైన్ సర్వే ఫలితం జూలై చివరి నాటికి వస్తుంది. ''నాలుగు సర్వేలను నిలిపివేసినప్పటికీ ఐదో దానితో ముందుకు వెళ్తున్నాం. ఇది క్యూఈఎస్ సర్వే. ఫ్యాక్టరీలకు వెళ్లడం ఉండదు. ఆన్‌లైన్‌లోనే డేటాను తీసుకుంటాం"అని లేబర్ బ్యూరో డైరెక్టర్ జనరల్ డి.పి.ఎస్. నేగీ అన్నారు. కేంద్ర కార్మిక , ఉపాధి మంత్రిత్వ శాఖ కింద ఈ బ్యూరో పనిచేస్తుంది. సామాజిక,-ఆర్థిక సర్వేలతో పాటు క్యూఈఎస్ ను నిర్వహించే బాధ్యత దీనిదే!కంపెనీలు, ఫ్యాక్టరీల నుండి అందుబాటులో ఉన్న విధానాల ద్వారా ఈ సంస్థ డేటా సమాచారాన్ని సేకరించింది. ఆన్‌లైన్ , టెలిఫోన్ ద్వారా సర్వే చేస్తున్నారు. నిజానికి ఇది కరెక్ట్ సర్వే కాదు కానీ, కరోనా కారణంగా, సర్వేయర్ల ఆరోగ్యం ప్రమాదంలో పడకుండా ఆన్‌లైన్‌లో క్యూఈఎస్ చేయడం మంచిదని నిర్ణయించామని నేగీ వివరించారు. కరోనా మహమ్మారికి ముందే, డిమాండ్‌కు తగినన్ని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఇబ్బందిపడుతున్నారు. ఈ వైరస్ వచ్చాక ఫార్మల్, ఇన్ఫార్మల్ మార్కెట్లు దెబ్బతిన్నాయి, లక్షలాది మంది జాబ్స్ పోయాయి. ఫస్ట్ వేవ్ సుమారు 23 లక్షల మంది భారతీయులను పేదరికంలోకి నెట్టివేసిందని అజీమ్ ప్రేమ్‌జీ వర్సిటీ సర్వే వెల్లడించింది. గ్రామీణ ఉపాధిపై దృష్టి పెట్టాలని , సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి పేదలకు నేరుగా నగదు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. సెకండ్ వేవ్ కూడా ఎకానమీని దెబ్బతీస్తోంది. లేబర్ మార్కెట్ అతలాకుతలం అయింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ రిపోర్ట్ ప్రకారం, 2021 ఏప్రిల్లోనే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 34 లక్షల మంది శాలరీడ్ ఎంప్లాయిస్ జాబ్స్‌కు దూరమయ్యారు. మొత్తం 73.5 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. సేవలు, మైనింగ్ సెక్టార్లలో ఉపాధి కల్పనపై ఈసారి ఫోకస్ చేస్తామని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దేశంలోని 1.50 లక్షల కంపెనీల నుండి ఉద్యోగ కల్పన డేటాను సేకరిస్తారు. 2008లో గ్లోబల్‌గా ఎకానమీ దెబ్బతినడంతో క్యూఈఎస్‌ను మొదలుపెట్టారు. ఇది 2017 వరకు కొనసాగింది. సుమారు 2,500 కంపెనీల సమాచారాన్ని సేకరించారు. ప్రస్తుత సర్వేలో 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు పనిచేసే సంస్థలను కవర్ చేస్తారు. "టెలిఫోన్ , ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా క్యూఈఎస్ నిర్వహించడం అంత సులభం కాదు. కంపెనీల ఏప్రిల్-జూన్ క్వార్టర్లీ ఫలితాల రిపోర్టులు జూలై చివరి నాటికి విడుదల అవుతాయి. ఉద్యోగులు , యజమానులపై కోవిడ్ ఎఫెక్ట్‌ను అంచనా వేయాలంటే అవి వచ్చేదాకా ఆగాలి. ఈసారి తగినంత డేటా అందుతుందని అనుకుంటున్నాం" అని నేగీ వివరించారు.



## రాష్ట్రానికి కొత్తగా మరో 3 ఐఎస్‌వో ట్యాంకులు: కృష్ణబాబు

అమరావతి: రాష్ట్రానికి కొత్తగా మరో 3 ఐఎస్‌వో ట్యాంకులు రానున్నట్లు కొవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ కృష్ణబాబు వెల్లడించాడు. ఈ మేరకు కేంద్రం అందించనునట్లు చెప్పారు. జామ్‌నగర్ నుంచి 110 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ రాష్ట్రానికి చేరుకుంటుందని చెప్పారు. ఆదివారం నాటికి 60 టన్నుల ఆక్సిజన్‌తో ప్రత్యేక రైలు కృష్ణపట్నం చేరుతుందని వెల్లడించారు. ఒక్కో ట్యాంకులో 20 టన్నుల, 40 టన్నుల ఆక్సిజన్ ఉందని, ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా రేపు ట్యాంకులు కృష్ణపట్నం వస్తాయిని కృష్ణబాబు తెలిపారు. కాగా.. ఇప్పటికే దుర్గాపూర్ పరిశ్రమలోని 2 కొత్త ట్యాంకుల్లో ఆక్సిజన్ నింపినట్లు ఆయన వెల్లడించారు.


# రెండేళ్లు... నేతలు సేమ్ టూ సేమ్

విజయవాడ, మే 14, :ప్రజాస్వామ్యానికి అధికార విపక్షాలు రెండు కళ్ళు. అయితే ప్రభుత్వం అంటే కేవలం అధికార పార్టీయే అని తలపండిన చంద్రబాబు అనుకున్నారు, అహంకరించారు. అంతా నా ఇష్టం అన్న తీరునే అనాడు రాజ్యం చేశారు. ఆయన బాటలోనే జగన్ కూడా సర్కార్ ని నడుపుతున్నారు. నాడు 67 మంది ఎమ్మెల్యేలు గెలిచి కూడా జగన్ బాబు స్పీడుకు ఎక్కడా బ్రేకులు వేయలేకపోయారు. ఇపుడు కేవలం 23 మంది ఎమ్మెల్యేలతో చంద్రబాబూ చేసేది లేదు. ఇద్దరిదీ ఒక్కటే ఆలోచన. విపక్షం గొంతు పెగలకూడదు. తమ అధికార రధానికి ఎక్కడా అడ్డూ అదుపూ ఉండకూడదు. అయితే దాని వల్ల ఎన్నో విపరిణామాలు సంభవిస్తున్నాయని మేధావులు మొత్తుకున్నా ఫలితం మాత్రం లేకుండా పోతోంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ఎంతో విలువ ఉంది. బాధ్యత కూడా ఉంది. అధికార పక్షం తప్పులు చేస్తే సరిదిద్దడం, నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం విపక్షం గురుతర బాధ్యత. అయితే ఆ విషయంలో గత పదేళ్ళుగా ఏపీ రాజకీయాల్లో చాలా తేడాలు వచ్చేశాయి. విపక్షం అంటే ప్రతీ దాన్ని పూర్తిగా వ్యతిరేకించడమే అన్నట్లుగా కథ నడిపారు. నాడు చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు జగన్ కూడా ప్రతీ దానికీ విమర్శలు చేసేవారు. ఇక నాటి సర్కార్ కూడా కొన్ని మంచి పనులు చేసింది. వాటిని కనీసంగా కూడా మెచ్చుకోకుండా చిన్న తప్పు జరిగినా పట్టుకుని అగ్గి మీద గుగ్గిలం అయ్యేవారు. దాని వల్ల విపక్షాన్ని బాబు అసలు ఖాతరు చేయడం మానేశారు. బాబు అసలే ఆవలించకుండానే పేగులు లెక్కబెట్టే రకం. అందువల్ల ఆయన ఊరుకుంటారా. జగన్ రెండేళ్ళ పాలన మీద చంద్రబాబు ఘాటుగా విమర్శలు చేస్తున్నారు కానీ ఏ ఒక్క దాన్ని మెచ్చుకోరు. అలాగే లాజిక్ లేని విమర్శలు కూడా టీడీపీ చేసిన వాటిలో ఉంటున్నాయి. గద్దెనెక్కారుగా, కొండ మీద కోతిని అయినా తీసుకురండి అంటూ బాబు సహా తమ్ముళ్ళు గద్దిస్తున్నారు. ఇలా ప్రతీ దానికీ నానాయాగీ చేస్తూంటే వైసీపీకి మండిపోతోంది. కానీ బాబు ఆగుతారా. ఆయన వైసీపీ నేర్పిన విద్యనే వారి మీద ప్రయోగిస్తున్నారు. పైగా కేంద్రంలోని బీజేపీని పక్కన పెట్టి ఏపీ సర్కార్ ని కార్నర్ చేస్తున్నారు. ఈ పరిణామాలతో బిత్తర పోతున్న వైసీపీ పెద్దలు బాణాలు వేయడం ఆపండి మహాప్రభో అంటున్నారు. ఆపద కాలంలో కూడా రాజకీయమేనా అని కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణాత్మకమైన విపక్షంగా విమర్శలు చేయాలి మంత్రి అనిల్ కుమార్ యాదవ్ బాబుని కోరుతున్నారు. మీరు సలహాలు ఇవ్వండి వేము స్వీకరిస్తామని అని కూడా అంటున్నారు. అయితే ఏపీలో టీడీపీ వైసీపీ రాజకీయ యుద్ధం చాలా దూరం వెళ్ళిపోయింది. ఇక అధికార విపక్షాల మధ్య సామరస్యం అన్నది కూడా లేకుండా పోతోంది. ఈ పరిస్థితులలో చంద్రబాబు తీరు మార్చుకోమని కోరినా ఉపయోగం ఉంటుందా. పైగా గత అయిదేళ్ళూ మీరేం చేశారు అని టీడీపీ నుంచి ఎదురు ప్రశ్న వస్తోంది. అంటే ప్రతిపక్షం పాత్ర ఏంటి అన్నది నాడూ సరిగ్గా అర్ధం చేసుకోలేదు. నేడూ అదే జరుగుతోంది. ఫలితంగా సమస్య కంటే సమరమే ధాటీగా దూసుకువస్తోంది. మొత్తానికి ఇప్పటికైనా వైసీపీ నుంచి సరైన సూచన విపక్షానికి వెళ్ళింది. మరి ప్రతిపక్షాలు కూడా రాజకీయాలను పక్కన పెట్టి నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తే రాష్ట్రంలో పాలన గాడిన పడుతుంది. ప్రజలకు కూడా మేలు జరుగుతుంది.

# వ్యాక్సిన్ పాలిటిక్స్ కు చెక్ ఎప్పుడు..?

విజయవాడ, మే 14,:చంద్రబాబు విపక్షంలోకి చేరి రెండేళ్ళు అవుతోంది. ఆయన పార్టీకి జనాలు ఇచ్చింది 23 మంది ఎమ్మెల్యేలు అయితే ఎందరు ఇపుడు పార్టీలో యాక్టివ్ గా ఉన్నారో కూడా తెలియదు. అయినా సరే చంద్రబాబు టాక్ ఆఫ్ ది స్టేట్ అవుతున్నారు. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ మీద ఎప్పటికపుడు పై చేయి సాధించేందుకు కూడా చంద్రబాబు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో వ్యాక్సిన్ కొరత బాగా ఉంది. ఆయా రాష్ట్రాలకు ఫార్మా కంపెనీలకు మధ్య లింక్ పెట్టేసింది కేంద్రం. దాంతో ఇపుడు చాలా రాష్ట్రాలు కిందా మీదా అవుతున్నాయి. ఇక ఏపీలో తీరు చూస్తే వ్యాక్సిన్ల మీద పెద్ద రాజకీయ సమరమే సాగుతోంది. ఇలా దీర్ఘాలు తీస్తున్నారు తమ్ముళ్లు. మా నాయకుడు ఈ టైమ్ లో సీఎం గా ఉంటే కచ్చితంగా ఈపాటికి ప్రతీ ఒక్కరికీ వ్యాక్సిన్లు వేయించేసేవారు అంటున్నారు. మరి అది సాధ్యమా. దేశంలో అంతటా వ్యాక్సిన్ల కొరత ఉంటే ఏపీలో ఎలా సాధ్యమవుతుంది అంటే అక్కడే ఉంది కథ అంటున్నారు. హైదరాబాద్ భారత్ బయోటిక్ కంపెనీ తో చంద్రబాబుకు మంచి స్నేహ బాంధవ్యాలు ఉన్నాయట. బాబు లాంటి గండరగండడు సీఎం గా ఈ టైమ్ లో ఉంటే ఆయన్ని కాదని మోడీ దగ్గరకు కూడా భారత్ బయోటిక్ వ్యాక్సిన్లు వెళ్ళేవి కాదు అని అంటున్నారు. ఏపీలో పెద్ద ఎత్తున వ్యాక్సిన్ల అవసరం ఉంది. ఏడు కోట్ల డోసులు కావాలంటే 73 లక్షలు మాత్రమే ఇప్పటికి ఇచ్చారని జగన్ కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. మరి ఇలాగైతే ఎపుడు వ్యాక్సిన్లు పూర్తిగా దక్కేనూ. అయితే టీడీపీ నేతల మాటలను ఇన్నాళ్లకు వైసీపీ నేతలు కూడా ఒప్పుకున్నట్లే ఉన్నారు. చంద్రబాబుకు అంతగా పలుకుబడి ఉంటే ఆయనే వ్యాక్సిన్లు ఇప్పించేలా చూడండి అంటున్నారు ఆరోగ్య మంత్రి ఆళ్ళ నాని. భారత్ బయోటిక్ పెద్దలతో బంధుత్వాన్ని కూడా చంద్రబాబు వాడి అయినా ఏపీకి వ్యాక్సిన్లు ఇప్పించాలని కూడా కోరుతున్నారు. ఇది పైకి అంటున్నా బాబు వల్లనే తెలుగు రాష్ట్రాలలో తయారవుతున్న వ్యాక్సిన్ ఏపీకి పెద్దగా రావడంలేదని, ఇదే రాజకీయమని కూడా వైసీపీ నేతలు పరోక్షంగా అనేస్తున్నారుట. భారత్ బయోటిక్ పెద్దలతో చంద్రబాబుకు ఎంతటి సన్నిహిత పరిచయాలు ఉన్నాయో ఎవరికీ తెలియదు కానీ వ్యాక్సిన విషయంలో మాత్రం బాబు తలచుకుంటే పని అవుతుంది అని ప్రభుత్వ పెద్దలే చెబుతున్నారు అంటే నిజంగా చంద్రబాబు గ్రేట్ అనాల్సిందే. బాబుకు ఏ పదవీ లేదు, ఆయన వరసగా ఎన్నికల్లో ఓడుతున్న ఒక పార్టీ అధినేత. అయినా సరే చంద్రబాబుకు 1600 కోట్లు ఇస్తామని వ్యాక్సిన్లు తెచ్చిపెట్టమని ఒక మంత్రి గారు అంటే మీ పలుకుబడి ఉపయోగించి వ్యాక్సిన్లు ఇప్పించండి అని మరో మంత్రి అంటున్నారు. సరే ఎక్కడ వ్యాక్సిన్లు తయారైనా కూడా వాటిని దేశాన అంతటా సరఫరా చేయాలి. మరి చంద్రబాబు ఉంటే ఆయన పలుకుబడితో ఏపీకి ఈ పాటికి ఎక్కువ మొత్తంలో వ్యాక్సిన్లు వచ్చేవేమో అన్న చర్చ అయితే సగటు జనంలో ఉంది. దానికి బలపరుస్తున్నట్లుగా వైసీపీ నేతల మాటలు కూడా ఉంటున్నాయి. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. ఎవరు రాజకీయం చేసినా కూడా అంతిమంగా ప్రజల మేలు కోసమే. మరి వ్యాక్సిన్ ఇపుడు ప్రాణాధారం. నిజంగా చంద్రబాబుకు ఆ పలుకుబడి ఉంటే ఏపీకి ఎక్కువగా అవి దక్కేలా చూసి జనంలో భారీ మైలేజ్ ని రాజమార్గాన పొందవచ్చు అన్నదే మేధావుల సూచన.

# కమ్మేస్తున్న కరోనా..!



న్యూఢిల్లీ, మే 14, :రోనా సెకండ్ వేవ్ కే భారత్ వణికిపోతుంది. అయితే థర్డ్ వేవ్ ముప్పు కూడా పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే థర్డ్ వేవ్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కరోనా సెకండ్ వేవ్ తో ప్రజలు అల్లాడి పోతున్నారు. రోజుకు దాదాపు నాలుగు లక్షల మంది కరోనా బారిన పడుతున్నారు. మూడు వేల మంది వరకూ మరణిస్తున్నారు. సెకండ్ వేవ్ నుంచి భారత్ బయటపడటమే కష్టంగా ఉంది. మే నెలాఖరు వరకూ సెకండ్ వేవ్ తీవ్రత ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా పది రాష్ట్రాల్లో ఈ సెకండ్ వేవ్ తీవ్రంగా ఉంది. కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నప్పటికీ కేసులు ఆగడం లేదు. ఇప్పటికే కరోనా బారిన పడి రెండున్నర లక్షల మంది వరకూ చనిపోయారు. అనేక నగరాల్లో ఆసుపత్రులు కరోనా రోగులతో నిండిపోయాయి. ఆక్సిజన్ ను అందించేందుకు ప్రభుత్వాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, చత్తీస్ ఘడ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్ లలో ఎక్కువగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక ప్రభుత్వాలు లాక్ డౌన్ ను ప్రకటించాయి. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వీకెండ్ లాక్ డౌన్ ను ప్రకటించింది. అనేక రాష్ట్రాల్లో నైట్ కర్ఫ్యూను అమలు చేస్తున్నారు. పూర్తి స్థాయి లాక్ డౌన్ పెట్టకపోతే వైద్య సిబ్బంది చేతులెత్తే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెకండ్ వేవ్ తీవ్రత ఇంత ఎక్కువగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సయితం ఊహించలేదు. తొలిదశ కరోనా నుంచి తేలిగ్గా బయటపడ్డామని భావించి కంటితుడుపు చర్యలు తీసుకుంది. దీంతో సెకండ్ వేవ్ లో ఫలితం అనుభవించాల్సి వస్తుంది. అందుకే థర్డ్ వేవ్ కు సిద్ధంగా ఉండాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. ఆక్సిజన్ ఉత్పత్తిని పెంచుకోవడంతో పాటు ఆసుపత్రుల్లో పడకల సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలు కూడా థర్డ్ వేవ్ కు సిద్ధంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

**థర్డ్ వేవ్ టెన్షన్**

కరోనా మొదటి వేవ్ వల్ల 60 ఏళ్లకు పైబడిన వారు ఎక్కువగా ఇబ్బందులు పడ్డ సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం కరోనా రెండో వేవ్ లో యువత ఎక్కువగా కోవిడ్ బారిన పడుతున్నారు. ఇక మూడో వేవ్‌లో పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని, వారికి అప్పుడు ఎక్కువగా కోవిడ్ వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల వారి తల్లిదండ్రులకు ఇప్పటి నుంచే టీకాలను వేయించాలని నారాయణ హెల్త్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ దేవి శెట్టి అన్నారు. కరోనా మూడో వేవ్ లో పిల్లలు ఎక్కువగా కోవిడ్ బారిన పడే అవకాశ ఉంది కనుక వారి తల్లిదండ్రులకు ఎక్కువగా టీకాలను వేయించాలి. అలాగే దేశంలో 12 ఏళ్ల వయస్సు కన్నా తక్కువగా ఉన్న చిన్నారులు 165 మిలియన్ల మంది ఉన్నారు, వారిలో కనీసం 20 శాతం మంది కోవిడ్ బారిన పడతారు, 5 శాతం మందికి ఐసీయూలో చికిత్స అందించాల్సి వస్తుంది. కానీ మన దేశంలో 90వేల ఐసీయూ బెడ్స్ పెద్దలకు ఉన్నాయి, పిల్లలకు 2వేల బెడ్స్ మాత్రమే ఉన్నాయని అన్నారు. అందువల్ల వైద్య సదుపాయాలను ఇప్పటి నుంచే ఏర్పాటు చేయాలన్నారు. మన దేశంలో పీడియాట్రిక్ కోవిడ్ కేర్ వార్డులు లేవని, చిన్నపిల్లలకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ లేవని, కనుక ఆయా సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని డాక్టర్ దేవి శెట్టి అన్నారు. అక్టోబర్-డిసెంబర్ నడుమ కోవిడ్ మూడో వేవ్ వచ్చే అవకాశం ఉన్నందున దేశంలో కనీసం 300 మిలియన్ల మంది యువ తల్లిదండ్రులకు టీకాలను వేయాలని, దీంతో పిల్లలను కోవిడ్ నుంచి రక్షించవచ్చని అన్నారు.

# గోరంట్ల ఆవేదన.. దానికో లెక్కుందా..?



రాజమండ్రి, మే 14,:తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆ మధ్య చేసిన వ్యాఖ్యలు పార్టీలో సంచలనం కల్గించాయి. జూనియర్ ఎన్టీఆర్ పార్టీలో యాక్టివ్ కావాలని కోరారు. అంతే కాదు అన్ని కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. అయితే అందరూ అనుకున్నట్లు బుచ్చయ్య టార్గెట్ చంద్రబాబు కానే కాదట. ఆయన యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడు కుటుంబాలను టార్గెట్ చేసుకుని ఈ వ్యాఖ్యలు చేశారంటున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఒకరు. ఎన్టీరామారావు ఉన్నప్పుడు ఆయన ఒక వెలుగు వెలిగారు. తర్వాత నుంచి ఆయనను పార్టీలో ఒక నేతగానే చూశారు. తమలో కలుపుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించలేదు. దీనికి ప్రధాన కారణం యనమల రామకృష్ణుడు. తనకు మంత్రి పదవి రాకపోవడానికి కారణం కూడా యనమల రామకృష్ణుడేనని తన సన్నిహితుల వద్ద గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. యనమల కారణంగానే తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ భ్రష్టుపట్టి పోయిందని కూడా అంతర్గత సంభాషణల్లో ఆయన చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబ రాజకీయాలను కూడా పక్కన పెట్టాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి కామెంట్స్ చేశారంటున్నారు. నలభై ఏళ్ల నుంచి కొందరు నేతలు పాతుకు పోవడం వల్ల కొత్త నాయకత్వం ఎదగలేకపోతుందని అనడానికి కూడా కారణం యనమల రామకృష్ణుడిని ఉద్దేశించి అని చెబుతున్నారు. తోడు రాజమండ్రిలో ఆదిరెడ్డి అప్పారావు కుటుంబం పార్టీ ని వీడివెళ్లి వచ్చినా వారికి మళ్లీ పదవులు, బాధ్యతలను అప్పగించడంపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆదిరెడ్డి భవానీ ఎమ్మెల్యేగా ఆమె సోదరుడు ఎంపీగా, ఆమె బాబాయి అచ్చెన్నాయుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక పదవులను ఒకే కుటుంబానికి ఇవ్వడాన్ని కూడా గోరంట్ల బుచ్చయ్య చౌదరి తప్పుపడుతున్నారు. ఇలాగే పాతుకుపోయిన నేతలను అంటిపెట్టుకుని ఉంటే పార్టీకి మనుగడ ఉండదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి కుండ బద్దలు కొడుతున్నారు. ఆయన యనమల, అచ్చెన్నాయుడులను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారంటున్నారు.

# జగన్ గారు...ఇప్పటికైనా కాలు కదపండి !

ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే ఆదేశాలకు క్షేత్రస్థాయిలో సంభవించే సంఘటనలు ఏ మాత్రం సంబంధం లేదు. మూడు గంటల్లో బెడ్ ఇవ్వాలనే ఆదేశం అపహాస్యంగా వుంది. అదే అమలు జరిగితే ఆసుపత్రి వరండాల్లో అంబులెన్సుల్లో మరణాలు వుండేవి కావు. మరో విషాదమేమంటే ఈ జిల్లా ఆ జిల్లా అని కాకుండా నిపుణులైన డాక్టర్లు...రోగులు వుండే వార్డుల లోనికి వెళ్లడం లేదనే ప్రచారం ఎక్కువగా వుంది. ఒకే బెడ్ పై చనిపోయిన రోగి ఆక్సిజన్ పీల్చుకొనే యువకుడు ఒక రాత్రి గడిపినట్లు వార్తలు వచ్చాయి. అంటే వార్డులో అజమాయిషీ ఎలా వుందో ఈ సంఘటన తెలియజేస్తున్నది. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే కాదు. యావత్ భారత దేశం మొత్తం మీద కరోనా మహమ్మారి అందర్నీ చుట్టబెడుతోంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అల్లాడిపోతున్నారు. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా చూడవలసిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు ప్రజలు పడుతున్న నరకం అటుంచగా కరోనా అనంతర పరిస్థితులు ఊహించడానికే భయమేస్తోంది. ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాల అనంతరం యుద్ధ బీభత్సం మిగిల్చిన దేశాల్లో నెలకొన్న భయానక ఆర్థిక, సామాజిక, భౌతిక పరిస్థితులు కరోనా అనంతరం మిగల్చనున్నాయి. ఇక కరోనా కాలంలో కడగండ్లు చెప్పే పని లేదు. కుటుంబాలకు కుటుంబాలు మొత్తంగా మత్యువాత పడుతున్నాయి. తల్లి తండ్రులను పోగొట్టుకున్న పిల్లలు, భర్తలను పోగొట్టుకొంటున్న మహిళలు, భార్యలను పోగొట్టుకొంటున్న యువకులు... వీటన్నింటికి మించి కుటుంబాలకు ఆదరువుగా వున్న యువత వైరస్ బారిన పడుతున్న వ్యథా భరిత హృదయ విదారక సంఘటనలు సామాజిక ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తోంది. ఇప్పుడు ఎక్కువగా ''ఊపిరి'' గురించి మాట్లాడుతున్నారు. మున్ముందు సామాజిక చట్రమే ఛిన్నాభిన్నం అవుతుందేమో. ఈ నేపథ్యంలో భవిష్యత్తు తలుచుకొంటే వెన్నులో చలి పుడుతోంది. ఈ మహమ్మారి ఎప్పుడు పోతుందో ఎవరూ చెప్పలేకున్నారు. అయితే దాన్ని కొంత మేరకైనా అదుపు చేసే అవకాశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తోడు పౌరులపై కూడా వుంది. దురదృష్టమేమంటే అది సద్వినియోగం కాక పోవడమే నేటి విషాదం. ఏప్రిల్ ఒకటవ తేదీన అతి స్వల్పంగా కేసులు నమోదైతే సరిగ్గా ఒక మాసానికి ఏప్రిల్ 30వ తేదీకి అనూహ్యంగా 17,354 కేసులు నమోదయ్యాయి. ఏ ప్రభుత్వాలకైనా నెల రోజులు ఏమంత చిన్న సమయం కాదు. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు రక్షణ ఇవ్వలేక పోయాయి. ఏప్రిల్ 30వ తేదీ అయిదు జిల్లాల్లో వేయికి పైగా రెండు జిల్లాల్లో రెండు వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. తిరిగి అయిదారు రోజులకే అంటే మే నెల 5వ తేదీకి 22,204 మంది వైరస్ బారిన పడ్డారు. ఒక్క కడప జిల్లా తప్ప అన్ని జిల్లాల్లో వేయికి పైగా కేసులు నమోదయ్యాయి. నాలుగు జిల్లాల్లో రెండు వేలకు మించాయి. ఏప్రిల్ 27వ తేదీకి 99,446 మంది యాక్టివ్ రోగులుంటే మే నెల 12వ తేదీకి ఈ సంఖ్య 1,97,370 చేరింది. ఇక మున్ముందు ఏ దశకు చేరుతుందో చెప్పలేము. ఇదిలా వుండగా ఈ మధ్య కాలంలో ఆక్సిజన్ లభ్యం కాక చనిపోయిన వారిని అటుంచగా ఆసుపత్రిలో బెడ్ లభ్యం కాకుండా అంబులెన్స్ లోగాని ఆసుపత్రి కారిడార్ లేక మెట్ల మీద చనిపోయిన వారూ వున్నారు. యుద్ధ కాలంలో ఫిరంగుల గుండ్లు, విమానాలను విడిచే రాకెట్లతో ప్రజలు మృత్యువాత పడతారు. ఇప్పుడు కనిపించని సూక్ష్మ జీవితో పాటు ఆదుకోవాల్సిన ప్రభుత్వాల వైఫల్యాలు ధనిక మధ్య తరగతి పేద కులం మతం లేకుండా అందర్నీ శ్మశానాల పాలు చేస్తోంది. నేడు ప్రభుత్వాల వైఫల్యానికి తోడు ప్రజలు యుద్ధ కాలంలో బాంబుల దాడులు తప్పించుకొనేందు లభించిన ప్రతి షెల్టర్ ఉపయోగించుకొనడం చరిత్ర పుటలు తిరగేస్తే ఎరుగుదుము. నేడు ఎవరికి వారు షెల్టర్ తీసుకోవాలి. కాని అది కన్పించడం లేదు. ఎవరు ఎన్ని చెప్పినా నేటి జీవిత విధానం మనిషిని రోడ్డు మీదకు తెస్తోంది. ప్రధానంగా రెక్కాడితే గాని డొక్క నిండని పేద ప్రజలు రెండు విధాలుగా పిట్టల్లా రాలిపోతున్నారు. వీటన్నింటికి మించి యువత ప్రాణం మీదకు తెచ్చుకొంటోంది. కనిపించని శత్రువుకు బలి ఇస్తోంది. ఈ సందర్భంగా కనీసం ప్రభుత్వ పరంగా ఎలాంటి అదుపు కన్పించడం లేదు. ఆదేశాలు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. పాజిటివ్ రేట్ పది శాతానికి మించితే కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నా ఆచరణలో ఏం జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పే పని లేదు. అంతేకాదు ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే ఆదేశాలకు క్షేత్రస్థాయిలో సంభవించే సంఘటనలు ఏ మాత్రం సంబంధం లేదు. మూడు గంటల్లో బెడ్ ఇవ్వాలనే ఆదేశం అపహాస్యంగా వుంది. అదే అమలు





జరిగితే ఆసుపత్రి వరండాల్లో అంబులెన్సుల్లో మరణాలు వుండేవి కావు. మరో విషాదమేమంటే ఈ జిల్లా ఆ జిల్లా అని కాకుండా నిపుణులైన డాక్టర్లు... రోగులు వుండే వార్డులలోనికి వెళ్లడం లేదనే ప్రచారం ఎక్కువగా వుంది. ఒకే బెడ్ పై చనిపోయిన రోగి ఆక్సిజన్ పీల్చుకొనే యువకుడు ఒక రాత్రి గడిపినట్లు వార్తలు వచ్చాయి. అంటే వార్డులో అజమాయిషీ ఎలా వుందో ఈ సంఘటన తెలియజేస్తున్నది. ఇంత జరుగుతున్నా మంత్రులు ఏ జిల్లాలో కూడా పి.పి.ఇ కిట్లు ధరించి వార్డుల్లో తనిఖీ చేసిన సందర్భం లేదు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టే వరకు ఎండనక వాననక పాద యాత్ర చేశారు. ప్రజల మధ్య గడిపారు. అదే అధికార పీఠం దరి చేర్చింది. ఈ సందర్భంగా నేను చూచాను. నేను విన్నాను అనే సూక్తితో రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. కాని ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి అధికార నివాసానికే పరిమితమైనారు. రాష్ట్ర ప్రజలు ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకొనేందుకు కాలు కదిపిన పాపాన పోలేదు. విపత్తు సమయంలో కూడా ఇంటి నుండి కాలు కదపక పోవడంపై కొందరు సోషల్ మీడియాలో 'ఎక్కువ కాలం ఐసోలేషన్ లో వున్నదెవరు?' అని కొంటెగా పోస్టులు పెట్టారు. ఎవరో పోస్టు పెట్టారనేది ముఖ్యం కాదు. ఈ రాష్ట్ర ప్రజలు నమ్మి అధికారం అప్పగించినందున అన్ని కరోనా రక్షణ నిబంధనలు చేపట్టి ఎట్టి సమాచారం లేకుండా వివిధ జిల్లాల్లోని కోవిడ్ ఆసుపత్రులను దర్శించి, వార్డుల్లో రోగులను ముఖ్యమంత్రి పలకరించలసిన సమయం ఏర్పడింది. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మూడు నాలుగు జిల్లాల్లో పర్యటన చేస్తే రాష్ట్ర మంత్రులు కూడా తరచూ ఆసుపత్రులను తనిఖీ చేస్తారు. ఫలితంగా అధికారుల్లో గాని డాక్టర్లు, ఇతర సిబ్బంది గాని జవాబుదారీతనం పెరుగుతుంది. వాస్తవంలో కూడా పాదయాత్ర సందర్భంగా నేను చూచాను. నేను విన్నాను అనే నానుడి సార్థకం చేసిన వారౌతారు. అదే జరిగితే ఈ రోజు తాడేపల్లి నుండి ఇచ్చే ఆదేశాలకు, ఆచరణకు పొంతన లేదనే విమర్శలకు తావుండదు.

## మళ్లీ చిరు ధాన్యాలకు ఊతం

నెల్లూరు, మే 14, :కొర్రలు, వరిగలు, సామలు, రాగులు, సజ్జలు, జొన్నలు.. తదితర చిరుధాన్యాల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని శాస్త్రీయంగా నిర్ధారణ అయింది. వీటిలో శరీరానికి అవసరమైన పీచుపదార్థాలు, విటమిన్‌లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పోషక లోపాలు ఉత్పన్నం కాకుండా ఇవి ఒక కవచంలా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొందరు వీటిని స్మార్ట్ ఫుడ్‌గా తీసుకుంటున్నారు. చిరు ధాన్యాల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మద్దతు ధరలను ప్రకటిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. వీటిపై పరిశోధనలు జరిపేందుకు వీలుగా కర్నూలులో చిరుధాన్యాల అభివృద్ధి బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, ఆరికలు, రాగులు.. మైనర్ మిల్లెట్ కిందకు, జొన్న, సజ్జ వంటివి మేజర్ మిల్లెట్ కిందకు వస్తాయి. రాయలసీమలోని మిగిలిన జిల్లాలతో పోలిస్తే కర్నూలులో వీటి సాగు ఎక్కువగా ఉంది. నాలుగేళ్ల క్రితం 25వేల హెక్టార్లలో ఉన్న సాగు నేడు 92 వేల హెక్టార్లకు విస్తరించింది. పెట్టుబడి వ్యయం తక్కువగా ఉండడంతోపాటు చీడపీడలు బెడద లేకుండా దిగుబడి ఆశాజనకంగా వస్తుంది. అన్ని రకాల నేలల్లో వీటిని పండించవచ్చు. దీంతో జిల్లాలోని రైతులు చిరు ధాన్యాల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. చిరు ధాన్యాల్లో ఇనుము, కాల్షియం, జింకువంటి పోషకాలు అధికంగా ఉంటాయి. వీటితో చేసిన ఆహారం బరువు తగ్గడానికి తోడ్పడుతుంది.కడుపులో అల్సర్లవంటి సమస్యలు ఉండవు. జీర్ణక్రియ బాగుంటుంది.డయాబెటిస్ తదితర అనేక వ్యాధులు దరి చేరకుండా చేసుకోవచ్చు.

రాగులు..శరీరానికి అవసరమైన పోషక పదార్థాలతో పాటు ఎముకలకు కావాల్సినంత కాల్షియాన్ని అందిస్తాయి.చిరుధాన్యాలపై నంద్యాలలోని ఆర్ఏఆర్ఎస్(రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్) శాస్త్రవేత్తలు పలు పరిశోధనలు చేస్తున్నారు. అలాగే 1,600 క్వింటాళ్ల విత్తనాలను కూడా సిద్ధం చేశారు. ఇందులో 1000 క్వింటాళ్ల కొర్రలు ఉన్నాయి. కరోనా నుంచి కాపాడుకునేందుకు ప్రజలు రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకుంటున్నారు. ఫాస్ట్‌ఫుడ్‌ను వీడి.. పాత తరం ఆహారపు అలవాట్లపై మక్కువ చూపుతున్నారు. మంచి పోషకాలు లభించే చిరు ధాన్యాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఇంటి వంటను పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టంగా తింటున్నారు. దీంతో మార్కెట్లో చిరు ధాన్యాల అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పంటలు సాగు చేసే రైతులకు నికర ఆదాయం వస్తుంది. కొర్రపై కొన్నేళ్లుగా పరిశోధనలు చేస్తున్నాం. తక్కువ వర్షపాతంలోనూ పంటను పండించేందుకు వీలుగా వంగడాలను రూపొందిస్తున్నామంటున్నారు శాస్త్రవేత్తలు




# భారతీయ కరోనా వైశిష్ట్యము

ఆక్సిజన్ కొరత అన్నది పచ్చి అబద్ధం. ఈ భూమండలం అంతా ఆక్సిజన్ నిండి వుంది. భగవంతుడు దాన్ని మనకందరికీ ఫ్రీ గా ఇచ్చేడు. పీల్చుకోడానికి ప్రతీ ఒక్కరికీ రెండేసి సిలిండర్లు ఇచ్చేడు (ఆ మాట అనగానే సభికుల్లో ఒకరు "మన ఊరికి ఎప్పటి నుంచి సప్లై చేస్తారండీ?'' అనడిగేశాడు ఉండబట్టలేక). ఆ సిలిండర్లే మన ముక్కుకున్న రెండు కన్నాలూ (కరతాళ ధ్వనులు మారుమోగాయి. అందరూ గట్టిగా గాలి పీల్చుకున్నారు). ఇంకా చాలకపోతే పెరట్లో ఆవు ముక్కు కన్నాల దగ్గర మీ ముక్కులు పెట్టి కావలసినంత ఆక్సిజన్ పీల్చుకోండి. అంతే కాని మో-షా నాయకత్వాన్ని విమర్శించారో, మీ అంతు తేలుస్తాం! (చప్పట్ల హోరు)

''సాంబశివా సత్యవాక్యము
సాగనివ్వరు లోకులూ
లోకులూ పలు గాకులూ
సన్యాసులూ కడు మూరు?లూ
పట్టెడూ పిడికెడూ తింటే
పిసినారివాడని అందురూ
అడ్డెడూ మానెడూ తింటే ఆశపోతని
అందురూ
లోకులూ పలు గాకులూ
సన్యాసులూ కడు మూరు?లూ''

ఈ తత్వాన్ని సభాధ్యక్షుడే స్వయంగా పాడి మా సంఘీభావ సభ ప్రారంభానికి శ్రీకారం చుట్టేడు. అది గ్రామంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న (?) కరోనా పై పోరుకు సంఘీభావంగా మా మో-షా భక్తబృందం జరుపుకుంటున్న సభ. ఎంతమంది వచ్చేరు, ఎన్ని కుర్చీలు ఖాళీగా ఉండిపోయాయి, వచ్చినవాళ్ళలో చివరిదాకా మిగిలినవారెందరు-ఇటువంటి రంధ్రాన్వేషణ ప్రశ్నలు వేయకండి. "అతడు" సినిమాలో క్లైమాక్స్ సీన్ లో నాజర్ చెప్పినట్టు "మనకిప్పుడు కావలసింది నిజాలు కాదు, జ్ఞాపకాలు. అవి నీవల్ల నాకు చాలా ఉన్నాయి''. ఇది మా మో-షా ప్రచారబృందాలకు మోటో. ప్రజలకు నిజాలు చెప్పడం మా పని కాదు. గతానికి సంబంధించి జ్ఞాపకాలను మాత్రం చెప్తూ వుంటాం. అవి కూడా గతకాలపు నిజాలు కావన్నది వేరే చెప్పనవసరం లేదు.

ప్రధాన వక్తగా రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ మాట్లాడాడు. ప్రతిపక్షాల మీద నిప్పులు చెరిగేడు. ''గతేడాది లాక్‌డౌన్ పెట్టాం. అప్పుడు ఎందుకు పెట్టావని అన్నారు. ఇప్పుడు లాక్‌డౌన్ పెట్టలేదు. ఎందుకు పెట్టడం లేదని అడుగుతున్నారు. వ్యాక్సిన్ తెచ్చాం. 60 దాటిన వారికే ఎందుకు అన్నారు. పోనీకదా అని 18 నిండినవారికందరికీ వేద్దాం అన్నాం. ఇప్పుడు అందరికీ వ్యాక్సిన్ ఏది అనడుగుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకి వ్యాక్సిన్ పంపిణీ ఎందుకిచ్చేరు అనడుగుతున్నారు. నేనడుగుతున్నాను, ఆ ప్రైవేటు ఆస్పత్రి వాళ్ళు వసూలు చేసే ఫీజు పాటి చెయ్యవా మన జీవితాలు ? ఆ మాత్రం ఫీజు చెల్లించడానికి కూడా అప్పు పుట్టించడమో, భూమో, పుస్తెలు తాకట్టు పెట్టడమో చేయలేమా ? ఏమమ్మా మహిళలూ ? మీ భర్తల జీవితాల కన్నా విలువైనవా ఆ పుస్తెలు? ''

పుస్తెలు, భర్తల ప్రాణాలు వంటి పదాలు చెవుల్లో పడగానే అక్కడికి వచ్చిన అరడజను మంది మహిళలూ చప్పట్లు కొట్టేరు. కన్వీనర్ గర్జన కొనసాగింది. "ఏం చేస్తారో మాకు తెలియదు, ఆక్సిజన్ కొరత ఉండకూడదు అని హైకోర్టు కూడా ఆదేశించింది. కోర్టులు ఏవిధంగా మమ్మల్ని వేధిస్తున్నాయో చూడండి. గతేడాది కరోనా వలన చదువులు చెడిపోయాయి. అప్పుడు చదువులు చెడిపోడానికి మేమే కారణం అన్నారు ప్రతిపక్షాలవారు. ఇప్పుడు కరోనా ఉన్నా స్కూళ్ళు నడుపుతూంటే ప్రాణాలే పోతూంటే చదువులు ఎందుకు అనడుగుతున్నారు. పరీక్షలు క్యాన్సిల్ చేస్తే మళ్ళీ అడిగేది వీళ్ళే.

ఎన్నికలు జరపకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అంటారు. ఎన్నికలు జరిపితే కరోనా ఉన్నప్పుడు ఎన్నికలేమిటి అంటారు. అసలెందుకు ఇంత భయపడాలి? మొదటి ప్రపంచ యుద్ధంలో 2 కోట్ల 20 లక్షల మంది చచ్చిపోయారు. స్పానిష్ ఫ్లూ వచ్చి 5 కోట్ల మంది, రెండో ప్రపంచ యుద్ధంలో 6 కోట్ల మంది చచ్చిపోయారు. అ మాటకొస్తే రోజూ జనాలు ఎందుకో ఒకందుకు చస్తూనే వున్నారు. అయినా మనం బతికేవున్నాం కదా? బతికివున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తారా ?

రాజ్యాంగం వాక్స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది కదా అని ఏది పడితే అది మాట్లాడేస్తారా?

అసలు కరోనా రావడానికి కారణం ఏమిటి? మీరంతా మాస్కులు పెట్టుకోకపోవడమే. దూరం పాటించకపోవడమే. అందుకు మిమ్మల్ని ఏం చెయ్యాలి?''

''మీకు జిఎస్‌టి వద్దు, పెట్రోలు ధరలు పెరగకూడదు, ఆదాయపు పన్ను ఉండకూడదు, మరి వ్యాక్సిన్ లకి డబ్బులు ఎక్కడినుంచి వస్తాయి ? బాధ్యత లేని ప్రతిపక్షాల సంగతి తేల్చాలి. అందరూ మో-షా నాయకత్వాన్ని బలపరచాలి'' అన్నాడు. ఉపన్యాసం ఆగినందుకో, లేక మరెందుకో గాని సభలో ఉన్న రెండు డజన్ల మందీ చప్పట్లు గట్టిగానే కొట్టారు.అప్పుడు గ్రామం తరపున మాట్లాడడానికి మో-షా గ్రామ సీనియర్ సభ్యుడిని ఆహ్వానించేరు. అతగాడు అప్పటికే చాలా ఊపు మీద ఉన్నాడు. మైకు అందుకోగానే దంచడం ప్రారంభించేడు. "మన సిద్ధాంతం ఎంత గొప్పదో, ప్రపంచానికే మనం విశ్వగురువులం ఎందుకు అయ్యామో ఇప్పుడు స్పష్టంగా కనపడడం లేదా? తక్కిన ప్రపంచం అంతా కరోనా రాగానే మందులు, మాకులు, ఆస్పత్రులు అంటూ వెంపర్లాడేరు. మరి మనమో? చప్పట్లు కొట్టి, కరోనాను పిలిచాం. దీపాలు వెలిగించి దారి చూపించాం. అదీ మన సత్తా (చప్పట్లు).

తపస్సు చేసి దేహాన్ని శుష్కింపజేయగల శక్తి మన ఋషులకి ఉంది. ప్రజలందరినీ, ముఖ్యంగా పేదవాళ్ళని మహాఋషుల స్థాయికి




తీసుకెళ్ళాలనే మహత్తర లక్ష్యం మనది. కరోనా సమయంలో వారికి తిండి పెట్టి, డబ్బులిచ్చి వారికి తపోభంగం చేస్తామా? చచ్చినా చెయ్యం. 10 కోట్ల టన్నుల తిండిగింజలు పాడైపోయినా, పందికొక్కులు తినేస్తున్నా సరే, మనం పేదల తపస్సుకు భంగం కలిగించడం లేదు. మన మహదాశయం అర్థం కాని మత విద్రోహులు ఏమైనా వాగనీయండి. మరీ మితిమీరితే మాత్రం వాళ్ళ నాలుకలు తెగ్గోస్తాం. ఖబడ్దార్ ! ( చప్పట్లు - గట్టిగా)

ఆక్సిజన్ కొరత అన్నది పచ్చి అబద్ధం. ఈ భూమండలం అంతా ఆక్సిజన్ నిండి వుంది. భగవంతుడు దాన్ని మనకందరికీ ఫ్రీ గా ఇచ్చేడు. పీల్చుకోడానికి ప్రతీ ఒక్కరికీ రెండేసి సిలిండర్లు ఇచ్చేడు (ఆ మాట అనగానే సభికుల్లో ఒకరు "మన ఊరికి ఎప్పటి నుంచి సప్లై చేస్తారండీ?'' అనడిగేశాడు ఉండబట్టలేక.). ఆ సిలిండర్లే మన ముక్కుకున్న రెండు కన్నాలూ. (కరతాళ ధ్వనులు మారుమోగాయి. అందరూ గట్టిగా గాలి పీల్చుకున్నారు. ) ఇంకా చాలకపోతే పెరట్లో ఆవు ముక్కు కన్నాల దగ్గర మీ ముక్కులు పెట్టి కావలసినంత ఆక్సిజన్ పీల్చుకోండి. అంతే కాని మో-షా నాయకత్వాన్ని విమర్శించారో, మీ అంతు తేలుస్తాం! (చప్పట్ల హోరు) గంగాజలం ముందు కరోనా బలాదూర్ అని చెప్పడానికే కుంభమేళా జరిపాం. ప్రజల ప్రాణాలకన్నా ప్రజాస్వామ్యం మిన్న అని భావించాం గనకే ఎన్నికలు జరిపాం. కరోనిల్ మందు రాందేవ్ బాబా ఇస్తూంటే అది మానేసి ఏవేవో మందులనీ మాకులనీ వెంపర్లాడడం మన సాంప్రదాయమా? బాబా ఎంత ఫీలవుతున్నారు చూడండి! ఈ భూమాత కన్నా గొప్ప ఆస్పత్రి ఎక్కడైనా ఉందా? గో మూత్రం కన్నా పవిత్రమైన ఔషధం ఉందా? నా సవాల్ కి సమాధానం చెప్పే దమ్ము ఎవరికి ఉంది ? (చప్పట్లే చప్పట్లు)

ఒకే దేశం, ఒకే జాతి, ఒకే మతం, ఒకే పన్ను, ఒకే నేత-ఇవన్నీ సాధించాం. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఒకే కరోనా దేశం అంతటా సాధించాం. ప్రపంచంలో మరే దేశమైనా ఇలా చేయగలిగిందా? మనది భారతీయతతో కూడిన ప్రత్యేకమైన కరోనా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఒప్పుకుందా? లేదా? ఏవో కొన్ని అల్ప ప్రాణాలు గాల్లో కలిసిపోయినంత మాత్రాన ఆ మహా యజ్ఞం ఆగుతుందా? ఆగదు ! ఆగదు ! ఆగదు ! జై మో-షా" (ఆగకుండా చప్పట్లు)

ఇంతలో ఆ గ్రామ నాయకుడి కొడుకు వచ్చి "నాన్నోరు! అమ్మకి కరోనా పాజిటివ్ వచ్చింది. నిన్ను కూడా పరీక్ష చేయించుకోమంది." అని గట్టిగా అరిచి చెప్పేడు. గ్రామ నాయకుడు గుడ్లు తేలేసి చతికిలబడ్డాడు. అక్కడికి చేరిన రెండు డజన్ల మో-షా భక్తులు "ఈయన ఉపన్యాసం ఇంత సేపూ విన్నాం. మనం కూడా టెస్టు చేయించుకోవాలో ఏమిటో పదండిరా" అనుకుంటూ పరుగులు తీసేరు. రాష్ట్ర పరిశీలకుడు శ్వాస అందక ఉక్కిరిబిక్కిరి అవసాగాడు.



# ప్రభాస్ హీరోయిన్ టాలీవుడ్ రీఎంట్రీ చేయనుందా..??



టాలీవుడ్ ఇండస్ట్రీకి సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'వన్.. నేనొక్కడినే' సినిమాతో పరిచయమైంది హీరోయిన్ కృతిసనన్. మొదటి సినిమానే మహేష్ బాబు సరసన నటించేసరికి అమ్మడికి ఫుల్ క్రేజ్ వచ్చింది కానీ హిట్ అయితే పడలేదు. ఇప్పటివరకు తెలుగులో కృతి చేసింది రెండు సినిమాలే. వన్.. నేనొక్కడినే మూవీ తర్వాత కృతి.. అక్కినేని నాగచైతన్యతో 'దోచేయ్' సినిమా చేసింది. అయితే ఈ సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడంతో కృతి వెంటనే బాలీవుడ్ వైపు దృష్టి పెట్టింది. బాలీవుడ్ యంగ్ హీరో టైగర్ ష్రాఫ్ సరసన హీరోపంతి సినిమాతో డెబ్యూ చేసింది. ఆ సినిమా హిట్ అవ్వడంతో వరుసగా అవకాశాలను అందుకొని దూసుకుపోతుంది. అలా అమ్మడికి బాలీవుడ్ లో బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. అందుకే వరుసగా హిట్స్ పడేసరికి బాలీవుడ్ హీరోయిన్ గా సెటిల్ అయిపోయింది. అలాగే డార్లింగ్ ప్రభాస్ సరసన ఆదిపురుష్ సినిమాలో సీతగా నటిస్తోంది కృతి. ప్రస్తుతం ఆదిపురుష్ తో పాటు పలు క్రేజీ సినిమాలను అమ్మడు లైన్ లో పెట్టింది. నిజానికి సినీ ఇండస్ట్రీలో అదృష్టం అనేది బాగా నమ్ముతుంటారు నటులు. ఎందుకంటే కొందరు ఇండస్ట్రీలో అడుగుపెట్టగానే స్టార్డం అందుకొని బిజీ అయిపోతారు. కానీ కొందరు మాత్రమే మొదట్లో తడబడినా కొంతకాలానికి ఎప్పుడూ లేనివిధంగా బిజీ అయిపోతారు. ప్రస్తుతం ఆ దశలోనే ఉంది కృతిసనన్. ఈ అమ్మడు తెలుగు సినిమాతో కెరీర్ ప్రారంభించినప్పటికి సెటిల్ అవుతుంది మాత్రం బాలీవుడ్ లోనే. ప్రస్తుతం మోస్ట్ బిజీస్ట్ హీరోయిన్ అయిపోయింది. ఇదిలా ఉండగా.. త్వరలోనే కృతి తెలుగులో కూడా రీఎంట్రీ ఇచ్చే అవకాశం కనిపిస్తుందట. ఎందుకంటే క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ పరిచయం చేసిన కృతి.. మళ్లీ ఆయన దర్శకత్వంలోనే రాబోతుందని ఇండస్ట్రీ వర్గాలలో టాక్. మరి ఎప్పుడు అంటే మాత్రం.. అది విజయ్ దేవరకొండ లేదా రాంచరణ్ తో ఎవరైనా కావచ్చు అని క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. ప్రస్తుతం సుక్కు అల్లు అర్జున్ తో పుష్ప సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా అనంతరం విజయ్ దేవరకొండ లేదా రాంచరణ్ తో సినిమా చేసే ప్లాన్ లో ఉన్నాడట. అయితే నెక్స్ట్ మూవీ హీరో ఎవరైనా హీరోయిన్ గా కృతిసనన్ వైపే సుక్కు లుక్కు వేసాడని పుకార్లు. మరి ఆదిపురుష్ తో అమ్మడు పాన్ ఇండియా హీరోయిన్ కాబోతుంది. చూడాలి తెలుగులో రీఎంట్రీ ఎప్పుడో..!

# బంగారం ప్రయత్నాలు ఎప్పటికి ఫలించేను?



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన బంగారం చిత్రంలో నటించింది మీరా చోప్రా. ఈ సినిమాని చేయలేను అని పవన్ తిరస్కరించినా అప్పటికే తమిళంలో హిట్ కొట్టిన డైరెక్టర్ ధరణి పవన్ ని బలవంతంగా ఒప్పించారు. చివరికి పవన్ తో బంగారం మొదలైంది. అందాల మీరా చోప్రాని కథానాయికగానూ ఎంపిక చేసుకుంది చిత్రబృందం. ఇక ఈ సినిమాలో పవన్ నటన ఆకట్టుకుంటుంది. అలాగే మీరా అందచందాల ట్రీట్ అంతా ఇంతా కాదు. కానీ సినిమా పవన్ ఊహించిన విధంగానే ఫ్లాపైంది. ఆ తర్వాత వాన అనే చిన్న చిత్రంలోనూ మీరా అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా హిట్టయినా అది తనకు కలిసి రాలేదు. తర్వాత మీరా బాలీవుడ్ లోనూ నటించింది. ఇప్పటికీ మీరాకు కెరీర్ పరంగా సరైన క్లారిటీ మిస్సయ్యింది. ఇటీవల మీరా ఇన్ స్టా వేదికగా రెగ్యులర్ ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. అయితే ఇవేవీ తనకు అవకాశాల్ని కల్పిస్తున్నట్టు లేదు. మునుపటితో పోలిస్తే డిజిటల్ మాధ్యమంలో అవకాశాలు పెరిగాయి. వెబ్ సిరీస్ లలో అవకాశాలొస్తున్నా మీరా ఆ దిశగా ఆలోచిస్తున్నట్టు లేదు. మీరా ప్రస్తుతం మొగలి పువ్వు అనే తెలుగు సినిమాలో చేస్తోంది. నాస్తిక్ అనే హిందీ చిత్రంలోనూ నటిస్తున్నా వీటికి సంబంధించిన సరైన అప్ డేట్ రాలేదు.

## 'రాధే' ఫ్లాప్ ఆ ఇద్దరికి మాత్రమే కలిసొచ్చిందా..??

సినిమా ఇండస్ట్రీలో అప్పుడప్పుడు ఎక్సపెక్ట్ చేయనివి కూడా కొందరికి మంచి నేమ్ ఫేమ్ తీసుకొస్తాయి. అది ఫ్రీ ఏంకాదు కాకపోతే వేరొకరు తమ కంటెంట్ ఉపయోగించినప్పుడు వారికంటే ఒరిజినల్ కంటెంట్ కే ఎక్కువగా పాపులర్ అవుతుంది. నిజానికి ఓ సినిమా కారణంగా ఆ సినిమాకు సంబంధించిన వారికీ కాకుండా వేరేవారు క్రెడిట్ అందుకోవడం అనేది అరుదుగా జరుగుతుంది. అలాంటి క్రేజ్ అందుకుంటున్నారు టాలీవుడ్ స్టార్స్ దేవిశ్రీ ప్రసాద్ - స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్. ఎలాగంటే.. వీరిద్దరి కాంబినేషన్ లో ఇదివరకు దువ్వాడ జగన్నాథం అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఆడియో పరంగా ఆ సినిమా బ్లాక్ బస్టర్. అయితే దువ్వాడ జగన్నాథం డీజే సినిమాలోని పాపులర్ బీట్ సాంగ్ 'సీటిమార్' పాటను తాజాగా బాలీవుడ్ సినిమాలో రీమిక్స్ చేశారు. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన 'రాధే: మోస్ట్ వాంటెడ్ భాయ్' సినిమాలో సీటీమార్ సాంగ్ యూస్ చేశారు. అయితే ఇటీవలే రిలీజ్ అయినటువంటి ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక ఫ్లాప్ గా నిలిచింది. రిలీజ్ గురించి ఇంతకాలం వెయిట్ చేసి ఇప్పుడు విమర్శలు కూడా అందుకుంటుంది. డిజిటల్ రిలీజ్ అయిన రాధే మూవీ నిరాశపరిచినప్పటికీ అందులోని సీటీమార్ సాంగ్ మాత్రం ఓ రేంజిలో హిట్ అయింది. రెండు వారాల క్రితమే విడుదలైన సీటీమార్ సాంగ్ యూట్యూబ్ లో ఏకంగా 125మిలియన్స్ వ్యూస్ తో పరుగులు పెడుతోంది. రాధే గురించి మాట్లాడితే కేవలం సీటీమార్ సాంగ్ గురించి ప్రస్తావిస్తున్నారు సల్మాన్ ఫ్యాన్స్. అంటే రాధే మూవీ ద్వారా అటు దేవిశ్రీ ప్రసాద్.. ఇటు డాన్స్ పరంగా అల్లు అర్జున్ మాత్రమే మంచి క్రేజ్ అందుకుంటున్నారు. ఈ బాలీవుడ్ క్రేజ్ అనేది తదుపరి అల్లు అర్జున్ సినిమాకు ఉపయోగపడుతుందని టాక్. అంటే ఈ విధంగా అయినా అల్లు అర్జున్ - దేవిలకు బాలీవుడ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ పెరుగుతుందని సమాచారం. చూడాలి మరి నెక్స్ట్ వీరిద్దరూ పుష్పతో మ్యాజిక్ చేస్తారేమో!





## రష్మికలో ఈ సడెన్ ఛేంజ్ షాకిస్తోంది!



కన్నడ బ్యూటీ రష్మిక మందన కెరీర్ జెట్ స్పీడ్ తో దూసుకెళుతున్న సంగతి తెలిసిందే. తెలుగు- హిందీ భాషల్లో ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఒక్కో భాషలో రెండేసి ప్రాజెక్ట్ లతో తీరిక చిక్కని పరిస్థితి. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సరసన పుష్పలో నటిస్తోంది. ఆడవాళు మీకు జోహార్లు చిత్రంలో శర్వా సరసన నటిస్తోంది. బాలీవుడ్ లో మిషన్ మజ్ను సహా అమితాబ్ తో ఓ సినిమా చేస్తోంది. మరికొన్ని ప్రాజెక్ట్ లు చర్చల దశలో ఉన్నాయి. మరి ఇంత బిజీగా ఉన్న రష్మిక తన లుక్ విషయంలో టెన్షన్ పడిపోతోందనేది తాజా గుసగుస. చక్కని పెర్ఫామర్ గా నిరూపించుకుని పక్కింటమ్మాయి ఇమేజ్ తెచ్చుకున్నా హాట్ గాళ్ అన్న ట్యాగ్ మాత్రం తనకు దక్కడం లేదని వాపోతోందట. అందుకే ఇటీవల యూత్ లో పాపులర్ కాలేకపోతోంది. అయితే ఆ డౌట్స్ కూడా క్లియర్ చేయాలని ఆ దిశగా ప్రయత్నాలు మొదలెట్టేసిందనేది తాజా సమాచారం. స్టార్ హీరోల సరసన మాస్ అప్పీల్ తో ఆకట్టుకోవాలని రష్మిక తపన పడుతోందిట. అందుకు తగ్గట్టే తన లుక్ ని అన్ని రకాలుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. మునుపటితో పోలిస్తే ఇటీవల రష్మిక బరువు పెరగడానికి కారణమిదేనట. ఈ కొత్త లుక్ కోసం ఆహార నియమాలు పాటిస్తూ సీరియస్ గా కసరత్తులు చేస్తోంది. అన్ని రకాలుగా ఫిట్ గా.. అంతకుమించి హాట్ గా మారాలంటే ఏమేమి చేయాలో అన్ని చేస్తోందట. జిమ్ లో శిక్షణ కోసం ఓ ట్రైనర్ ని పెట్టుకుని అదే పనిమీద ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే రష్మికలో ఈ సడెన్ ఛేంజ్ ఆశ్చర్యపరుస్తోంది. ఈ ప్రయత్నాన్ని ముందొస్తు జాగ్రత్త అనుకోవాలా? లేక ఫియర్ ఫ్యాక్టర్ అనాలా? అన్నది అర్థం కాని పరిస్థితి. కొన్నిటిని కాలమే నిర్ణయించాలి.

# రేసుగుర్రమంటి స్పీడున్న ఫరియా నెక్ట్స్ ఏంటి?



జాతి రత్నాలు చిత్రంతో కథానాయికగా పరిచయమైన ఫరియా అబ్దుల్లా

తొలి ప్రయత్నమే అందరి దృష్టిని ఆకర్షించింది. ఇండస్ట్రీలో స్వీటీ అనుష్క తర్వాత అంత ఎత్తు ఉన్న ఏకైక బ్యూటీగా ఫరియా పేరు మార్మోగుతోంది. డార్లింగ్ ప్రభాస్ అంతటి వాడే ఈ అమ్మడి ఎత్తు చూసి స్టన్నయిపోయాడు. పూజా హెగ్డే.. కృతి శెట్టిని మించిన ఎత్తు ఉన్న ఈ బ్యూటీ అందచందాల్లోనూ ఏమాత్రం తక్కువ కాదు. తీరైన రూపం అందమైన నవ్వు.. రింగుల జుత్తు ఫరియాకు అదనపు హంగులు. ప్రస్తుతం ఈ బ్యూటీపై టాలీవుడ్ హీరోలు.. దర్శకనిర్మాతల ఫోకస్ ఎక్కువగానే ఉందని సమాచారం. ఇక ఫరియా సోషల్ మీడియాల్లో ఇతర నాయికలకు ధీటుగా తనని తాను ప్రమోట్ చేసుకుంటూ అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా ఫరియా డార్క్ మేకప్ లుక్ ఎంతో ఆకర్షించింది. సహజసిద్ధమైన తన అందాన్ని హైలైట్ చేస్తూ ఫరియా రకరకాల భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. వీటిలో డార్క్ హార్స్ తో ఫరియా ఫోజులు సంథింగ్ స్పెషల్ అన్న ప్రశంసలు కురుస్తున్నాయి. బ్రౌన్ హార్స్ ని హగ్ చేసుకుని బ్లాక్ ఫ్రాక్ ఫరియా ఓ రేంజులోనే మ్యాజిక్ చేస్తోంది. ప్రస్తుతం యువతరం సోషల్ మీడియాల్లో ఈ ఫోటో వైరల్ గా మారింది. రేసుగుర్రమంటి స్పీడున్న ఫరియా నెక్ట్స్ ఏంటి? అన్న ప్రశ్నకు తనే సమాధానమిస్తుందేమో కాస్త ఆగాలి.

# 'ఉప్పెన' విలన్ ..అదెలా ఒప్పుకున్నాడు?



'రాయణం'గా విజయ్ సేతుపతి ఓ కీలకపాత్ర పోషించి మెప్పించిన చిత్రం 'ఉప్పెన'. బుచ్చిబాబు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హీరోయిన్ తండ్రి పాత్రలో ఓ విలన్ గా ఆయన నటన తెలుగువారిని ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా ఇటీవల నెట్ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చి అక్కడ పెద్ద హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో విజయ్ సేతుపతికి తెలుగు నుంచి కూడా వరస ఆఫర్స్ వస్తున్నాయి. అయితే ఆయన చిత్రగా ఓ టీవీ షోకు హోస్ట్ గా ఒప్పుకుని షాక్ ఇచ్చారు. కెరీర్ లో ఫామ్ లో ఉండగానే నాలుగు ఆఫర్స్ వస్తాయి. అప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని స్టార్స్ కు బాగా తెలుసు. అందుకే వాళ్లను వెతుక్కుంటే వచ్చే ఆఫర్స్ లో కొన్నిటిని పేమెంట్ చూసి సైన్ చేసేస్తారు. మిగతావాళ్లకు ఎలా సైన్ చేసాడబ్బా అనే సందేహం కలగ చేస్తారు. ఇప్పుడు తెలుగుతమిళ భాషల్లో దూసుకుపోతున్న విజయ్ సేతుపతి ఇప్పుడు ఓ టీవి షోని ఓకే చేసారు. సన్ టీవీలో ప్రసారమయ్యే మాస్టర్ చెఫ్ తమిళ్కు హోస్ట్గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు సన్ టీవీ ఇటీవలే ఓ ప్రోమోను కూడా రిలీజ్ చేసింది. ఇక ఇంత బిజీలో ఉంటూ విజయ్ సేతపతి.. మాస్టర్ చెఫ్ ని హోస్ట్ చేసేందుకు ఓకే చేయటం ఓ వింతగా చెప్పుకుంటూంటే.. విజయ్ కి ఎంత పారితోషకం ఇచ్చారనేది మరో హాట్ టాపిక్ గా మారింది. విజయ్ ని ఈ షో కి రప్పించేందుకు నిర్వాహకులు భారీ పారితోషికం ఆశ చూపారని తమిళ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇది తను సినిమా కోసం తీసుకునేదాని కన్నా ఎక్కువగా ఉండటంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అది ఎంత మొత్తం అనేది మాత్రం బయిటకు రాలేదు. గతంలోనూ ఆయన ఇదే సన్ టీవీలో నామూరు హీరో అనే షోకు వ్యాఖ్యాతగా వ్యవహరించాడు. తాజాగా ఆయన నటించిన 'విజయ్ సేతుపతి' సినిమా ఆహాలో ఈ రోజు నుంచి నుంచి ప్రసారం అవుతోంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com